# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 08 - మార్చి - 2024 |సంపుటి : 16 |సంచిక : 243 |పేజీలు 09 |వెల : 6/-


## ఇది ప్రజా పాలన కాదు...

# ప్రజా వ్యతిరేక పాలన

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత్రిమ కరువును సృష్టించింది
- కాళేశ్వరంను బద్నాం చేయాలనే కృత్రిమ కరువు
- రేవంత్ రెడ్డి బీజేపీతో కలుస్తారు
- జీవో 3 ద్వారా ఆడబిడ్డలకు అన్యాయం
- ధైర్యముంటే ధర్నాకు అనుమతించాలి..
- అనుమతివ్వకపోయినా ధర్నా చేసి తీరుతాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీతో కలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బీజేపీ సహకారంతో పదేళ్ల పాటు అధికారంలో ఉంటానని ముఖ్యమంత్రి అంటున్నారని చెప్పారు. ఇది ప్రజా పాలన కాదు... ప్రజా వ్యతిరేక పాలన అని ధ్వజమెత్తారు. జీవో 3కి వ్యతిరేకంగా తాము తలపెట్టిన ధర్నాకు అనుమతించాల్సిందేనని, అనుమతి ఇవ్వకపోయినా ధర్నా చేసి తీరుతామని తేల్చిచెప్పారు. గురువారం ఎమ్మెల్సీ కవిత తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఆడబిడ్డలకు తరతరాల పాటు నష్టం జరిగే చర్యలు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసన వ్యక్తం చేస్తూ భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 8న ధర్నాను తలపెట్టామని, కానీ ఇప్పటి వరకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. అనుమతి వస్తే రాష్ట్రంలో ఉన్న ఆడబిడ్డలకు జీవో 3 వల్ల నియామకాల్లో జరిగే నష్టం గురించి వివరించాలని భావించామని అన్నారు. జీవో 3 మహిళలకు నియామకాల్లో అన్యాయం చేయడం దారుణమని ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్ మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా మారబోతుందని తెలిపారు. మహిళల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉద్యోగావకాశాలకు గండి కొడుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో ఎవరైనా ఎక్కడైనా ధర్నాలు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి అన్నారని, ఆ మాట మీద నిలబడితే తమకు అనుమతి ఇవ్వాలని తేల్చిచెప్పారు. తాము శాంతియుతంగానే ధర్నాను

మిగతా 9లో..



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోజిలాషులకు
"టైమ్స్ ఆఫ్ వార్త" మహాశివరాత్రి శుభాకాంక్షలు

## హైకోర్టులో సర్కారుకు షాక్




**ఎమ్మెల్సీల నియామకం గెజిట్ కొట్టేవేత**

**క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ తిరస్కరించిదంటూ వ్యాఖ్య**

**ఎమ్మెల్సీల నియామకంపై సర్కార్ పున:సమిక్షించాలంటూ సూచన**

**దాసోజు, కుర్రా కేసులో హైకోర్టు ఉత్తర్వులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఇద్దరినీ ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను కొట్టేసింది. దాసోజు శ్రవణ్, కూర సత్యనారాయణల ఎన్నికను గవర్నర్ పున: పరిశీలించాలని ఆదేశించింది.గవర్నర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం ఉందో లేదో అనేది మాత్రమే తాము చెబుతున్నట్లు వివరించింది. మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరధే నూతృత్వంలోని డివిజన్ బెంచ్ గురువారం తీర్పు వెలువరించింది. గవర్నర్ తమ పేర్లను ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా తిరస్కరించారంటూ దాసోజు సత్యనారాయణ దాఖలు చేసిన రెండు పిటిషన్లను అడ్మిట్ చేస్తూ తీర్పు చెప్పింది. వీళ్ల పేర్లను క్యాబినెట్ సిఫార్సు చేసిందంటే వాళ్లు ఆ పదవులను ఆశిస్తారనీ, అయితే, వాళ్లపై ఎలాంటి అభియోగాలు ఉన్నాయో, ఏ కారణంగా తిరస్కరించిందీ వంటి వివరాలు రికార్డుల్లో పేర్కొనలేదని చెప్పింది. అందుకే ఇద్దరి పేర్లను గవర్నర్ తిరస్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని, ఆ మేరకు వెలువడిన ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లు చెప్పింది. ఆ తర్వాత కోదండరామ్, అమీర్అలీఖాన్ నియామకాలు జరిగాయనీ, ఈ ప్రక్రియను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. వాళ్ల నియామక గెజిట్ నోటిఫికేషన్ కూడా రద్దు చేస్తున్నట్లు తీర్పులో స్పష్టం చేసింది. గవర్నర్

మిగతా 8లో..

# కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతం..

- ప్రజావసరాలను మరిచిన గత ప్రభుత్వం
- నగరాభివృద్ధికి కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తే తాము సహకరిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో గంజాయి, డ్రగ్స్ పెరిగాయని వ్యాఖ్య
- జాతీయ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన
- పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం.. నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్సే.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం.. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా తప్పితే.. రాజకీయాల కోసం కాదు.. ప్రజావసరాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మరిచింది.. రానున్న రోజుల్లో కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తాం.." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గురువారం పర్యటించిన సీఎం, జవహర్‌నగర్ ఆర్మీ డెంటల్ కాలేజీ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలోని జాతీయ రహదారి (ఎస్‌హెచ్01) ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల అవసరాన్ని మరిచిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాజీవ్ రహదారి (ఎస్‌హెచ్01) ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందన్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి, ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఈ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. అలాగే మేడ్చల్ ప్రాంతంతోపాటు ఉత్తర తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణ గుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందనీ, తాము అధికారంలోకి రాగానే తక్షణమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామనీ చెప్పారు. కేంద్రానికి రాష్ట్రం, రాష్ట్రానికి కేంద్రం పరస్పరం సహకరించుకోవడం వల్లే ఈ సమస్య త్వరగా పరిష్కారమైందన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో రాజీవ్ ఎలివేటెడ్ కారిడార్ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్టు గుర్తు చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు పెరిగాయి తప్పితే నగరాన్ని ఏం అభివృద్ధి చేశారని



ప్రశ్నించారు. రెండో దశలో 75 కిలో మీటర్ల మెట్రో విస్తరణ చేపట్టబోతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంతో భేషజాలకు వెళ్లం.. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలని, ఎన్నికలు ముగిశాక అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని, కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామన్నారు. తమ పోరాటం ఫలించిందని మాజీ మంత్రి కేటీఆర్ అంటున్నారని.. ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగంగా పోస్టులు పెట్టడం తప్పితే కేటీఆర్ చేసిందేమీ లేదన్నారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరాపార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సూచించారు. కేటీఆర్ చచ్చుడో.. అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేపట్టాలన్నారు. ఈ దీక్షకు తమ కార్యకర్తలే కంచె వేసి కేటీఆర్‌ను కాపాడుతారని చెప్పారు.

### స్నాతకోత్సవానికి రావడం సంతోషం కలిగించింది

కాలేజీ స్నాతకోత్సవానికి హాజరు కావడం సంతోషం కలిగించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్‌లోని సికింద్రాబాద్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ స్నాతకోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలో ప్రతి విద్యార్థినీ అభినందిస్తున్నానని, కృషి, అంకితభావం మిమ్మల్ని ఇక్కడికి తీసుకొచ్చాయని చెప్పారు. సక్సెస్‌ను ఆస్వాదించాలి కానీ, ఎప్పుడూ బాధ్యతలను మరిచిపోవద్దన్నారు. మీరు చేసే పనులు మీ కుటుంబానికే కాదు.. కాలేజీకి గుర్తింపును తీసుకొస్తాయన్నారు. ఏసీడీఎస్ మన సైనికుల పిల్లలకు సేవలందించడం సైన్యానికి, దేశానికి గర్వ కారణం అన్నారు.

### అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లో బాబు జగ్జీవన్ రామ్ భవన్‌ను సీఎం ప్రారంభించారు. జగ్జీవన్ రామ్ రాజకీయాల్లో ఉన్నంత కాలం గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని తెలిపారు.

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-03-2024
2

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గల శివాలయాలు అందంగా ముస్తాబయ్యాయి.ఎడపల్లిలో ఆదేశ లింగం ఆలయం,కుర్నపల్లిలో ఉమామహేశ్వర ఆలయం, జానకంపేట్ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అలయంవద్ద గల ఉపశివాలయం, ఠాణాకలాన్ గ్రామ శివారులో గల ఆలయంతో పాటు వడ్డేపల్లి గ్రామ శివారులో గల శివాలయాలు నేడు భక్తులతో కిటకిటలాడనున్నాయి. ఈమేరకు ఆలయాల వద్ద ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శివరాత్రి పురస్కరించుకుని కుర్నపల్లి,ఠాణాకలాన్ గ్రామ శివాలయాల్లో జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అలాగే రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకోనున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు పర్యవేక్షించారు.శివరాత్రి మరుసటి రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## బిజెపి పార్టీతో ఎస్బిఐకి ఉన్న చీకటి ఒప్పందం కారణంగానే వివరాలు బహిర్గతం చేయడం లేదు

### బిజెపి అక్రమ విరాళాల వివరాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెంటనే చెప్పాలి

### ఎస్బిఐ ని డిమాండ్ చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అన్ని పార్టీల ఎలక్ట్రికల్ బాండ్ పథకం వివరాలను వెల్లడించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెప్పినప్పటికీ బీజేపీ అక్రమ లావాదేవీలను బయట పెట్టనందుకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గల ఎస్బిఐ బ్రాంచ్ నిరసన ప్రదర్శన చేపట్టారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు తో కలిసి ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2017 నుంచి రాజకీయ పార్టీలు తీసుకున్న ఎలక్ట్రికల్ బాండ్ విరాళాల వివరాలను బహిర్గతం చేయాలని ఎలక్షన్ కమిషన్ కు మార్చి 6 తేదీ వరకు అప్పగించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు తెలియజేసినప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజెపి విరాళాల వివరాలను ఇంకా అందించలేదని ఆయన అన్నారు. బ్యాంకింగ్ రంగంలో అధునాతన సాంకేతికత ద్వారా కంప్యూటరైజ్డ్ సిస్టమ్స్ ద్వారా క్షణాల్లోనే లావాదేవీలు బయటికి వచ్చే టెక్నాలజీ ఉన్నప్పటికి కేవలం బిజెపితో తమకు ఉన్న చీకటి ఒప్పందం కారణంగానే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజెపి విరాళాల వివరాలను




బహిర్గతం చేయలేక పోతుందని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారులకు తొత్తుగా మారి వారి నుంచి కోట్ల రూపాయల నల్లధనం విరాళాల పేరుతో తమ ఖాతాలో జమ చేసుకుందని మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎక్కడ విరాళాల వివరాలను బయట పెడితే బిజెపి అసలు బండారం బయటపడుతుందనే భయంతో మోడీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పై ఒత్తిడి తెచ్చి వారి వివరాలు బయటకు రాకుండా చూస్తున్నాడని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలియజేశారు. వెంటనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2017 నుంచి బిజెపి పార్టీకి సంబంధించిన ఎలక్ట్రికల్ బాండ్ (అక్రమ విరాళాల) వివరాలను బహిర్గతం చేయాలని మానాల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎలక్ట్రికల్ బాండ్ పేరుతో కార్పొరేట్ కంపెనీల నుంచి అక్రమ సంపాదనను విరాళంగా తీసుకుందని, ఎస్బిఐ బిజెపి కలిసి చీకటి ఒప్పందం నడుపుతున్నాయని ఆమె అన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు మాట్లాడుతూ బిజెపి, ఎస్బిఐ చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయడానికి జాతీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ఎస్బిఐ బ్రాంచ్ ముందు ధర్నా చేయడం జరిగిందని, ఈ ధర్నా కేవలం బిజెపి అక్రమ ఆర్థిక లావాదేవీలు బహిర్గతం చేయడానికే అని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బిజెపి చీకటి ఒప్పందం కుదుర్చుకొని బిజెపి తమ సంపదను అక్రమంగా పెంచుకుందని దానికి సంబంధించిన వివరాలను వెంటనే బహిర్గతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా ఓ బి సి అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, వేల్పూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి, మక్లోర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవి, చందూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్,విజయ్ పాల్, వినయ్, పంచరెడ్డి చరన్, మోస్ర నర్సారెడ్డి, నందిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్, రుద్రూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, స్వామి గౌడ్, కైసర్, వినోద్, వరుణ్, నరేందర్ గౌడ్, రాజ గగన్, మహేందర్, మధు సుదన్, సంజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నామాకు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం.

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు ని ప్రకటించిన శుభ సందర్భంగా వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్న సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి వెంకటి, గ్రామ అధ్యక్షులు శిలివేరు సైదులు .

## ఏలాంటి ఫీజులు వసూలు చేయకుండా ప్రజల ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను ఆమెదించాలి

### కలెక్టరేట్ ముందు నిజామాబాద్ అర్బన్ బిఆర్ఎస్ నాయకుల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎల్ఆర్ఎస్ ఉచితంగా ప్రజలకు అందించాలని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశానుసారం గురువారం నిజామాబాద్ అర్బన్ టిఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా పనిచేయాల్సిన ప్రాథమిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందన్నారు. ప్రభుత్వాన్ని నడిపే నాయకుల పైన ప్రభుత్వంలో శాశ్వత భాగస్వాములైన ప్రభుత్వాధికారులపైనే ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా గతంలో ఎన్నికల ముందు అనేకసార్లు ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉచితంగా ఎలాంటి ఫీజులు లేకుండా చేపడతామని హామి ఇచ్చారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం



రాగానే ప్రజల వద్ద ఫీజులు తీసుకోకుండా వారు ధరఖాస్తు చేసుకున్న ప్లాట్లను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని హామీలు ఇచ్చారనీ తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారితో పాటు స్వయంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు ప్రజల భూములను ఉచితంగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ ఎల్ ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్న 25 లక్షల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, వారిపై పడే సుమారు రూ.20 వేల కోట్ల రూపాయల భారాన్ని తప్పించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుదారులకు ఫోన్లు చేయడం వంటి పద్ధతుల ద్వారా ఫీజులు కట్టమని ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారెంటీలు అందజేస్తామని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. అదేవిధంగా రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున రైతంగ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సత్య ప్రకాష్, ప్యాట సంతోష్, సదానంద్, చింతకాయల రాజు, కరిపే రాజు, అగ్గు సంతోష్, మెతుకు శివకుమార్, తెలంగాణ శంకర్, మధు, నరేష్, అబ్దుల్ భారీ, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పీఆర్టీయుటీఎస్ ఆధ్వర్యంలో మహిళా టీచర్లకు సన్మానం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పీఆర్టీయుటీఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటిపాముల రమేశ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని 25 మంది మహిళా టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ.సంఘ పక్షాన మహిళలను సన్మానించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ పీ ఆర్టీయుటీఎస్ మాత్రమేనని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపాక సదానందం మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర గణనీయమైనదని తెలిపారు.జిల్లా మాజీ కార్య దర్శి సామల పట్టాభి మాట్లాడుతూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల కృషి అభినంద నీయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ కుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మనుజెందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బండ రమేష్, కుమారస్వామి, ఉన్నత పాఠశాల ఇల్లంద ప్రధానోపాధ్యాయులు విజయ, సుజాత,దాత బేతి సాంబయ్య, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఏ మనోహర్, సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్, సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి అడిషనల్ సిఎంఓ డాక్టర్ ఉష లు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వల చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించి,అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా సింగరేణి మహిళ కార్మికులకు, అధికారిణులకు, అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని,ఎక్కడ స్త్రీలు అగౌరవ పరచబడతారో అక్కడ ఎంతటి గొప్ప సత్కార్యాలైన ఫలించవన్నారు. నేటి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో



రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకై కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పొందిన చాలా మంది మహిళలు సొంత యూనిట్లను ఏర్పాటు చేసుకొని, ఉపాధి పొందు తున్నారన్నారు.మహిళలను ప్రోత్సహించడంలో



సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఐ అండ్ సిపిడి మాజీ డివై ఇంజనీర్ వై శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృత ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి అసిఫ్, జిఎం కార్యాలయ మహిళ సిబ్బంది, లేడీస్ క్లబ్, సేవా సమితి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## ఏకశిలా వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, హంటర్ రోడ్ లోని ఏకశిలా వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ వారు సందర్శించి, వృద్ధులందరికీ పండ్లు, అల్పాహారం అందజేశారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరినీ ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. లయన్ సమ్మయ వారి సొంత ఖర్చుతో వృద్ధాశ్రమం వారికి పండ్లు, ప్రెసిడెంట్ డా.రాజేశ్వరి వారి సొంత ఖర్చుతో అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్విడిజి లయన్ డా.కె.చంద్రశేఖర్ ఆర్య పాల్గొని, మాట్లాడుతూ ఈ సమాజంలో మన జీవితానికి కారణమైన మన తల్లితండ్రులని, వారి రూపంలో ఈ ఆశ్రమంలో ఉన్నవారందరూ కూడా మన వారిగా భావించి సేవా చేసినపుడే మన జన్మ ధన్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డా.కె.రాజేశ్వరి, సెక్రెటరీ కెడల కరుణశ్రీ, విష్ణువర్ధన్, డా.శ్రీకాంత్, గండి సమ్మయ్య, కృష్ణ, భద్రయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ ఆధ్వర్యంలో ఘనంగా షకీల్ జన్మదిన వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమెర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎడపల్లి ఎంపిపి శ్రీనివాస్ బిఆరెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం ఆద్వర్యంలో వివిద గ్రామాలకు చెందిన బిఆరెస్ నాయకులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని మంగల్పాడ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ఉర్దూమీడియం ప్రాథమిక పాఠశాలలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ...బోధన్ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటినుండి బోధన్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమీర్ ఆయురారోగ్యాలతో జీవించాలని, నియోజక అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు రవిందర్ గౌడ్,బాబర్, మెహబూబ్, శ్రీనివాస్ గౌడ్, సాయన్న, షేక్ జావిద్ బాబా, హైమదా[illegible]న్, వనజ నాగరాజు, రాజు, ఆకుల శ్రీనివాస్, ఇస్తారి, పద్మ ముత్తెన్న, ఆకులసురేష్,సురేష్ గౌడ్, యాదగిరి గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-03-2024


# అన్నింటిలో సగం సగం ఉన్నా ఆరోగ్యంలో 100% ఉండాలి

**ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉన్నట్టే**

**మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్**

**9 నుంచి 45 వేల లోపు వారికి హెచ్ పివి వ్యాక్సిన్ క్యాంపెనింగ్ ఏర్పాటు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న ఈ తరుణంలో కొంతమేర అంతంతమాత్రంగా, అరకొరగా ఉన్నప్పటికీ ఆరోగ్య విషయంలో మాత్రం నూటికి నూరుపాళ్ళు 100% ఆరోగ్యవంతులుగా ఉండాలని, దానికే ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్‌లో " హెచ్పివి " వ్యాక్సిన్ క్యాంపెయినింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతు., ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అయితే మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారనీ, ఆకాశంలో సగం, అవని మీద సగం, అన్నిట్లో సగం సగం ఉన్నాం కానీ ఆరోగ్యంలో మాత్రం 100% మెరుగుగా ఉండాలని అన్నారు. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఒక మహిళ అనారోగ్యంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం మూలన పడవలసి వస్తుందని అన్నారు. అందుకే మహిళలు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మహిళల కోసం వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ లో తొమ్మిది సంవత్సరాల వయసు గల వారి నుంచి 45 సంవత్సరాల వయసు గల వారు ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునీ సూచించారు. దీనివలన సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నివారించవచ్చున్నారు. భారతదేశంలో చాలామంది మహిళలు ఈ గర్భాశయ క్యాన్సర్ బారిన పడి వారి ప్రాణాలను కోల్పోతున్నారనీ, అటువంటి క్యాన్సర్ కు ప్రొటెక్షన్ గా ఇలాంటి వ్యాక్సిన్ ఉందని ఎవరికి తెలియదనీ తెలిపారు. గత కొన్ని నెలలుగా డాక్టర్ రమ్య, వారి సిబ్బంది ఆధ్వర్యంలో మేము అవగాహన కార్యక్రమాలతో చైతన్య పరుస్తున్నమన్నారు. అవగాహన ఇచ్చి ఈ ఏజ్ గ్రూపులో ఎవరైతే ఫిక్స్ గా ఉన్నారో వారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడానికి 50 నుంచి 60 మంది వరకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కావున వారందరికీ ఈ వాక్సినేషన్ ప్లాన్ చేసి వ్యాక్సినేషన్ ఏర్పాటు చేశారు. ఈ వ్యాక్సిన్ పట్ల చాలామందికి ఎన్నో అపోహలు ఉండవచ్చునీ, ఆసుపత్రి సిబ్బందికి ముందుగా ఈ వ్యాక్సిన్ ఇచ్చామని తెలిపారు. దీనివల్ల ప్రజలకు అవగాహన కల్పించిన వారిమవుతామని అన్నారు. ఈ వ్యాక్సిన్ తక్కువ ధరకే అందించిన కంపెనీ వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, అసోసియేట్ ప్రొఫెసర్ మైక్రో బయాలజీ, డాక్టర్ సాధన, ఇతర డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఆధ్యాత్మిక మెడిటేషన్‌తో జీవన విలువలు సాధ్యం

**ప్రజాపిత బ్రహ్మకుమారిలు విమల, సునీత**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ హనుమకొండ శాఖ నిర్వాకురాలు విమల మహాశివరాత్రి విశిష్టత కార్యక్రమాల గురించి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాశివరాత్రి కార్యక్రమాలు పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల మాధవ్ ప్రాంగణంలో గురువారం నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉజ్జయిని మహాకాళేశ్వర శివలింగ దర్శనం, మహాశివరాత్రి ఆధ్యాత్మిక రహస్యాలు, సందేశాలు, నేటి మానవ జీవన శైలి, అనేక ఒత్తిడి జీవనంతో కొనసాగుతున్న సమయంలో శివరాత్రి ఆధ్యాత్మిక మెడిటేషన్ ప్రసంగాలు, జీవనశైలి విలువలు, ఆధ్యాత్మిక స్టాల్స్, ఆధ్యాత్మిక ప్రసంగాలను భక్త మహాశయులందరూ ఉపయోగించుకోవాలని బ్రహ్మకుమారి విమల అక్కయ్య కోరారు. బ్రహ్మకుమారి సునీత మాట్లాడుతూ.... మహాశివరాత్రి మహాత్యం, ప్రసంగాలు, 12 అడుగుల మహాశివలింగ దర్శనం ఉంటుందని అన్నారు. ఈ స్టాల్స్ ప్రారంభోత్సవం గురువారం సాయంత్రం 6:30 గంటలకు పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల మాధవ్ కళాప్రాంగణంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఏసీబీ కొత్త దేవేందర్ రెడ్డి, ఉపన్యాసకులు రాజయోగ బ్రహ్మకుమారి సుధాకర్, రాజయోగిని బ్రహ్మకుమారి విమల చేతుల మీదుగా స్టాల్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో బ్రహ్మకుమారిలు శోభ, కళావతి, శ్యామ్, వెంకటేష్, రాధాకృష్ణ, వెంకట నరసయ్య, శివానందం, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తూప్రాన్ గజ్వేల్ తో ఏం సంబంధం...?మెదక్ జిల్లా ప్రతినిధి



టైమ్స్ అఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో గజ్వేల్ నియోజకవర్గం లో మాజీ మంత్రి హరీష్ రావు పెత్తనం చెల్లించడం ఏమిటని సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ప్రశ్నించారు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం నెగ్గిన సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు అంతకుముందు అవిశ్వాసం నెగ్నట్లు ఆర్డీవో జయ చంద్రారెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు పట్నంలో సంబరాలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచిన కేసీఆర్ ఇప్పటివరకు నియోజకవర్గ ప్రజలను ఒక్కసారి పలకరించిన పాపను పోలేదనే దేవ చేశారు కానీ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాత్రం ఖర్జూ నియోజకవర్గంలో పెద్దరికం చలయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందన్నారు మరో మూడు గ్యారెంటీలను ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందన్నారు నూతన పాలకవర్గం ప్రజలకు మంచి పాలనందించారని ఆశించారు అలాగే త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు సమావేశంలో మునిసిపల్ చైర్మన్ అందాల శ్రీనివాస్ మాజీ సర్పంచుల పురం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు

# ఏడుపాయల జాతరకు 2 కోట్లు నిధులు మంజూరయ్యాయి ఎమ్మెల్యే రోహిత్



టైమ్స్ అఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో గల తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గమాత మహా జాతర నిర్వాహనకు ప్రభుత్వం రెండు కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రావు తెలిపారు స్పెషల్ డెవలప్మెంట్ నుంచి మహాశివరాత్రి సందర్భంగా మహా జాతరకు మంజూరు చేసింది అన్నారు ఈ నిధులతో జాతుర్ల వివిధ రకాల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రోహిత్ కృతజ్ఞతలు తెలిపారు

# మెదక్ ఏడుపాయల వన దుర్గామాత జాతరకు అందరికి ఆహ్వానం



టైమ్స్ అఫ్ వార్త - మెదక్

తెలంగాణ సంప్రదాయానికి ప్రతికగా నిలిచే మెదక్ జిల్లాలోని ఏడుపాయల జాతర శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. వన దుర్గ మాతకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర నిర్వహిస్తారు ఈ అమ్మవారి జాతరకు తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర ప్రాంతాల నుంచి సుమారు పది లక్షల భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది రాష్ట్ర ఉత్సవంగా గుర్తింపు పొందిన జన జాతరకు జిల్లా అధికార యంత్రం ఆలయ పాలకవర్గం విశిష్ట ఏర్పాట్లు చేస్తుంది రేపటి నుంచి మూడు రోజులు జాతర విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు 18 మంది పని పాట వారు వ్రతం ముందు ముగ్గులు వేసి పట్టుపరచు పూజలు చేస్తారు అనంతరం వేలాది భక్తులు వ్రతాన్ని లాగుతూ ఆలయం ముందు వరకు తీసుకొస్తారు బస్సులన్నీ ఏడుపాయలకే ఏడుపాయల జాతరకు ఆర్టీసీ విస్తృత ఏర్పాటు చేసింది హైదరాబాదు నుంచి వచ్చే భక్తులు నరసాపూర్ తూప్రాన్ మీదుగా ఏడుపాయలకు రావచ్చు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి దాటగానే 500 మీటర్ల దూరంలో ఎడమవైపు ఏడుపాయల దారి వస్తుంది ఆలయానికి కిలోమీటర్ దూరంలోనే పార్కింగ్ ఉంటుంది అక్కడే వాహనాలు పార్కింగ్ చేయాలి, సిద్దిపేట కామారెడ్డి ఎల్లారెడ్డి నుంచి వచ్చే భక్తులు మెదక్ నుంచి పోత్చేపల్లి కలగల ఏడుపాయల దారి గుండా వెళ్లాలి కర్ణాటక నారాయణఖేడ్ శంకరంపేట నుంచి వచ్చే భక్తులు బోడుమెట్పల్లి పాపన్నపేట మీదుగా నాకు సన్ పల్లి గ్రామం నుంచి ఏడుపాయలకు వెళ్లొచ్చు చర్మల కుంట వద్ద పార్కింగ్ ఉంటుంది ముస్తాబైన ఏడుపాయల ఆలయ రథం లక్షలాది భక్తులు కొంగుబంగారంగా విరజిల్లుతున్న ఏడుపాయల వన దుర్గ మాత ఆలయానికి 2007ల చరిత్ర ఉంది సర్ప జాతకై ప్రతికారం తీర్చుకునేందుకు జనమే జయముడు ఈ ప్రాంతంలోనే సర్పయాగం చేశాడని ప్రతితి ఎందుకు అనుగుణంగా ఏడుపాయల శివారులో మంజీర నది ఒడ్డున ఇసుకదిన్నెలో ఇప్పటికీ విభూతి లభిస్తుందని స్థానికులు చెబుతుంటారు క్రీస్తుశకం 1870 కాలం నా కాశీనాథ యోగేంద్రుడు వన దుర్గ ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చినట్లు తెలుస్తుంది గలిని యాపచకి అని శిల్పి తయారు చేసిన దుర్గమ్మ నల్లరాతి విగ్రహాన్ని పుష్పగిరి పీఠాధిపతి జగద్గురు ఆదిశంకరాచారి 2 ఫిబ్రవరి 1984 పునః ప్రతిష్టించారు..

# నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం



టైమ్స్ అఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం అంబాజీపేట వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది నడుచుకుంటూ వెళ్తున్న మహిళను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో మహిళా తల నుజ్జునుజు కావడంతో అక్కడికక్కడే చనిపోయింది ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలు బండారు లక్ష్మిగా వయసు 50గా గుర్తించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

# ఫ్రీజర్ ను విరాళంగా అందించిన దేవాపూర్ ఓరియంట్ సిమెంట్స్




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్సార్ నిధుల నుండి 8 లక్షల విలువ గల మైనస్ 80 డిగ్రీల సెల్సియస్ ప్లాస్మా స్టోరేజ్ డీప్ ఫ్రీజర్ ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి విరాళంగా అందించింది. గురువారం దేవాపూర్ లో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి కు కంపెనీ యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ జోషి మాట్లాడుతూ, కంపెనీ ప్రెసిడెంట్ సత్య బ్రత శర్మ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులు నుండి జిల్లా ప్రజల కొరకు, ప్రభుత్వ ఆసుపత్రిలోని నిరుపేదల వైద్యం కొరకు, అదేవిధంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ల సూచన మేరకు ప్రజల సంక్షేమ కొరకు అందజేయడం జరిగిందని తెలిపారు. దీనిని జిల్లాలోని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్లాస్మా డీప్ ఫ్రిజర్ అందజేయడం మూలంగా జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ కంపెనీ హెచ్ఆర్ జిఎం ఆనంద్ కులకర్ణి, మెటిరియల్ జిఎం బాలమురళి, లైజాన్ అధికారి తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చందూరి మహేందర్, కాసర్ల శ్రీనివాస్, సురభి శరత్ కుమార్, బెల్లంపల్లి సబ్ డివిజన్ సభ్యుడు సూరం లక్ష్మీనారాయణ, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బి అర్ ఎస్ పార్టీ నీ భూస్థాపితం చేస్తాం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

**మెదక్ జిల్లా ప్రతినిధి**



టైమ్స్ అఫ్ వార్త - చేగుంట/మెదక్

మెదక్ జిల్లా చేగుంట మండలం లో మైనాంపల్లి హన్మాంతారావు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణా లో బి అర్ ఎస్ పార్టీ నీ భూస్థాపితం చేస్తామని 10 సంవత్సరాలనుండి తెలంగాణ బి అర్ ఎస్ ప్రభుత్వం చేసిన రోజు కొక్కటి వెలుగు లోకి వస్తున్నాయని వారి అయంలో 55వేల ఎకరాల ప్రభుత్వం భూములు పోడు భూములు పట్టా భూములు కబ్జా కు గురి అయ్యాయని ఆరోపించారు ఈకార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కార్యకర్తలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

# మహిళలు స్వయం నిర్ణయాధికారం పెంపొందించుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాసే పితృస్వామ్య భావజాలన్నీ మోడీ ప్రభుత్వం బలోపేతం చేయడానికి వ్యతిరేకంగా పోరాడలాని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, తెలంగాణ యూనివర్సిటి పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జయంతి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగర కమిటీ అధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రామిక మహిళల పోరాటాలతో అవిర్భవించిన రోజు మార్చి 8 అని, రాజ్యాంగం లింగ, కుల, మత, జాతి వివక్షత లేకుండా ఇచ్చిన సమాన హక్కుల ఆధారంగా స్త్రీలు అన్ని రంగాల్లో స్వేచ్ఛగా ఎదిగే హక్కు ఉందంటూ పోరాడి అనేక హక్కులను, చట్టాలను సాధించుకున్నారన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని నిత్యం మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని, హత్యలు, అత్యాచారాలు చేసిన వారిని నేడు దేశంలో సన్మానిస్తున్నారని, మోడీ ప్రభుత్వం పితృ స్వామ్య భావజాలాన్ని బలోపేతం చేస్తుందని, మహిళలు తమ జీవితాలను ఎంపిక చేసుకుని హక్కుపై పితృస్వామ్య సంకెళ్లు బలోపేతం చేసే మనువాద భావజాలాన్ని తిప్పికొట్టాలన్నారు. అదేవిధంగా స్వయం నిర్ణయాధికారం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి చిట్టెక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మక్క ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-03-24)fF_times of varha main (13-2).qxd 3/8/2024 6:59 AM Page 4



## ఓటర్ అవగాహన సదస్సులో భాగంగా ముగ్గులపోటి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రములోని ఐకేపీ సెంటర్ లో,ఓటర్ అవగాహన సదస్సు లో బాగంగ ముగ్గులపోటి, మరియు మెహందీ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాక్లూర్ ఎం ఆర్ ఓ షబ్బీర్ హాజరై విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమములో ఎం ఆర్ ఓ తో పాటు ఏపీఎం అనీల్ కుమార్, ఎమ్మెస్, అధ్యక్షులు హాజరయ్యారు

## మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. శివాలయాన్ని దర్శించుకునె భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా స్వామి వారి దర్శనం జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం మూడున్నర గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రజాపాలన సేవా కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి... ఎంపీడీఓ గోపాల కృష్ణ...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, అందులో కొంతమందికి పలు కారణాలతో పథకాలకు హర్వత పొందలేకపోయారు. అలాంటి వారికోసం ఎడపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో రెండు కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీఓ గోపాల కృష్ణ తెలిపారు.గృహాలక్ష్మి పథకానికి కొందరికి రిజెక్ట్ కావడంతో వారందరూ ఎంపీడీఓ కార్యాలయంలో తిరిగి సరైన ధ్రువపత్రాలతో రావాలన్నారు.అంతేకాకుండా గతంలో అప్లై చేసుకోని లబ్దిదారులు కూడా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన నమోదు కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సాధించాలని మనసు కలిగితే కాదేది అసాధ్యం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం వజ్జపల్లి, ఉత్తునూర్ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఉత్తునూర్ సింగిల్ విండో చైర్మన్ కాట్మండి ప్రభాకర్ రావు, కాట్మండి సంతోష్ కుమార్, సంతోష్ పాటిల్ లు మాట్లాడుతూ గట్టి సంకల్పబలంతో ప్రతి విద్యార్థి ప్రణాళికతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలను చేరతారని, సాధించాలని మనసు కలిగితే కాదేది అసాధ్యం అని అన్నారు. విజయం సాధించాలి అంటే మనపై నమ్మకంతో ఆత్మవిశ్వాసంతో ప్రణాళికతో కష్టపడాలి అప్పుడే విజయం మనకు దాసోహం అవుతుంది అని తెలిపారు. ఉత్తనూరు ఉన్నత పాఠశాలలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు 5000 రూపాయలు బహుమతిగా అందజేస్తామని కాట్మండి సంతోష్ పాటిల్ తెలిపారు. తదనంతరం హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధి జైపాల్ రెడ్డి విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఉన్న విద్య ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. వజ్జేపల్లి, ఉత్తునూర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కాట్మండీ సంతోష్ పాటిల్, ప్రభాకర్ రావుల ఆర్థిక సహాయంతో పరీక్ష కిట్లను బహుమతిగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు కృష్ణాకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం బాపు రెడ్డి , శ్రీనివాస్, రాణి, శివ పాటిల్, రమాకాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్సర్స్, డెవలపర్స్ కుమ్మక్కయ్యారు

**ప్లాట్లు కొన్న వారిని ప్లాట్స్ వద్దకు వెళ్లనివ్వకుండ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**ప్లాట్లు కొని మోసపోయాం..**

**మాకు న్యాయం చేయండి**

**విలేకరుల సమావేశంలో గోడు వినిపించిన బాధితులు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జె.జె. డెవలపర్స్, ఫైనాన్షియర్స్ కుట్ర చేసి మాకు ప్లాటు అమ్మి 90 శాతం డబ్బులు కట్టించుకొని సుమారు 60 కోట్లకు పైగా విలువ గల భూమిలో మా డబ్బులు దోచుకుని మమ్ములను మోసం చేసి, మా డబ్బులు అడిగితే బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేజే డెవలపర్స్ బాధితులు ఎల్. శ్రీధర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ వాస్తవ్యులము అయిన మేము 2020లో జె.జె. డెవలప్స్ వారు హైదరాబాద్ బైపాస్ శ్రీ మేధా కళాశాల వద్ద మర్రి రవిచంద్రారెడ్డి తండ్రి శివయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి తండ్రి సత్యం రెడ్డి, మర్రి కోపి చంద్రరెడ్డి, శివయ్య, మంథెని అనే వారు సర్వే నంబర్ 265/పి /1, 265/పి 1/2, 268/పి/1/1, 268/పి/1/2, 265/ఎ2 , 265/పి3, 268పి పాంగ్రా (బి) రెవెన్యూ శివారు, నిజామాబాద్ సర్వే నెం. 1248/2 బర్దిపూర్ గ్రామం డిచ్ పల్లి మండలం, నిజామాబాద్ లోని సుమారు 16ఎకరాల 20 గుంటల భూమి నుంచి ప్లాట్లుగా మార్చి మాకు ప్లాట్లు అమ్మడం జరిగిందన్నారు. ఇందులో సుమారు 70 ప్లాట్లకు పైగా అమ్మడం జరిగిందని అన్నారు. జె.జె. డెవలపర్స్ పైన చూపిన వారు మాకు ఒప్పంద పత్రములు వ్రాసి ఇచ్చినారని, ఇందులో మాలో కొందరం పూర్తిగా, మరికొందరు 90శాతం వరకు డబ్బులు సుమారు 10 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని అన్నారు. కాని ఈ భూమిని మాపై రిజిస్టర్ చేయకుండా కాలయాపన చేస్తూ మోసం చేశారని అన్నారు. మేము ఈ విషయంలో గట్టిగా నిలదీయడం జరిగిందని, ఫైనాన్షియర్స్ దగ్గర సుమారు 14 కోట్ల రూపాయలు వడ్డీకి తెచ్చుకుందామని, దీని బదులుగా 16 ఎకరాల 20 గుంటల భూమిని ఫైనాన్షియర్స్ మాంకాళి వీరేశం తండ్రి మాంకాళి రాములు, నిజామాబాద్, చిత్తూరి శ్రీహరి తండ్రి సూర్యారావు, ఇందూరి సరేష్ తండ్రి ఇందూరి భూమయ్య గుప్త, ఇందూర్ శ్రీనివాస్ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్, పార్టనర్స్ 1) ఎస్. రంజీత్ రెడ్డి, (2) పి. చంద్రశేఖర్, (3) ఎం. వెంకటరమణ, (4) వి. సురేందర్, (5) ఎం. సంతోష్, (6) జి. రంగయ్య, (7) పి. కాశీనాథ్ పేరున భూమి పట్టాదారుల నుంచి పై వారికి మాద్వారా రిజిష్టర్ చేయడం జరిగిందని వాపోయారు. మీరు కట్టిన డబ్బులు ఫైనాన్షియర్స్ డబ్బులు భూయజమానులకు ఇచ్చినామని జె.జె. డెవలపర్స్ వారు చెబుతూ ఫైనాన్షియర్స్ ద్వారా మా పేర్లపైన రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వగలమని చెబుతూ వచ్చారని గోడు వెలిబుచ్చారు. గత వారం క్రితం ఇందూర్ అవని వెంచర్ కు వెళ్లినప్పుడు మీది ఏది ఇందులో లేదంటూ వారి వద్ద నున్న గుండాలతో బయటకు గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెద్దగేట్ పెట్టి ప్రక్కన పొడవాటి కాలువ త్రవ్వి ప్లాట్ల లోకి రాకపోకలు మూసివేశారని బాధితులు వివరించారు. మమ్ములను మోసం చేసిన జె.జె. డెవలపర్స్, భూమిని రిజిస్టర్ చేసుకున్న ఫైనాన్షియర్స్ పై చట్టరీత్యా చర్య తీసుకుని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు వి. అమర్ కుమార్, ఎం భారత్ రెడ్డి, అశోక్ రెడ్డి, ప్రమోద్ కుమార్ రెడ్డి, బి. గంగాధర్, ఎన్. కృష్ణ రెడ్డి, కె. సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉన్నత విద్యారంగాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి




**రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9, 10వ తేదీ లలో తెలంగాణ యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ సందర్భంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యరంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశం పైన ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కార్యదర్శి పోషమైన మహేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపల్ రామ్మోహన్రావు పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విద్యారంగా పరిస్థితి పై అనేక విషయాలను సూచనలు, సలహాలు తెలియజేయడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 9,10వ తేదీలో రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కన్వెన్షన్ సందర్భంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో యూనివర్సిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ కొరత, మౌలిక సదుపాయాల కల్పన లేదని, అలాగే కొన్ని యూనివర్సిటిలలో కనీసం విసీ కూడా లేకుండా పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని, ఇలాంటి సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తులో కలిసికట్టుగా ముందుకు వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్కే గణేష్, పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షురాలు దీపిక, వేణు, ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ నాయకులు శ్రీహరి, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డునిర్మాణానికి భూమిపూజ.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల ముత్యం పల్లి గ్రామంలో గురువారం సి సి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి ఆదేశంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ 3 లక్షల రూపాయలు నిధులతో సి సి రోడ్డి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. కార్యక్రమములో బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, మాక్లూర్ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, సాగర్, ముత్యంపల్లి గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాల పట్టివేత




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు వాహనాలను బుధవారం అర్ధరాత్రి ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు.నిజామాబాద్ నుండి మహారాష్ట్రకు తరలుతున్న రేషన్ బియ్యాన్ని ఎడపల్లి మండల శివారులో టిఎస్16యుసి6185,ఏపీ03ఎక్స్6514 నంబర్ గల బోలేరో వాహనాలలో బుధవారం సుమారు 50క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ నుండి ఎడపల్లి మీదుగా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న విషయం ఎడపల్లి పోలీస్ లకు సమాచారం గుర్తు తెలియని వ్యక్తులు అందిం చడంతో ఎడపల్లి ఎస్సై విక్రమ్ తమ సిబ్బందితో కలిసి అక్రమ రేషన్ బియ్యంను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నారు.బియ్యంతో పాటు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, వాహన డ్రైవర్ల ను ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ సూచించారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళలకు ముగ్గులు, మెహెందీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల ముగ్గులను, మెహెందీలను ఓటరుకు చైతన్యం కలిగించే విధంగా అందంగా వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో ఓటు కలిగి ఉంటే నివాసం లేని స్థానం నుండి ఓటును స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలిపారు. పేరులో సవరణ, కొత్త ఫోటో, ఇంటి చిరు నామాలో మార్పులు, మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు బూత్ స్థాయి అధికారి, ఏఈఆర్ఓ, ఈఆర్ఓ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, మెప్మా సీఓలు, ఆర్పీ లు పాల్గొన్నారు.

## ఎడపల్లి వైన్స్ లో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భవాని వైన్స్ లో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు వైన్స్ లోని క్యాష్ కౌంటర్ నుంచి 5వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారని వైన్స్ సేల్స్ మెన్ సిరిసెట్టి రమేష్ ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
08-03-2024



# భక్తులే అభిషేకాలు చేసే శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయం

- కాశీ నుండి మధిర కు వచ్చిన శివలింగం
- కాశీలో వలె పడమర నది ఉత్తరం స్మశానం ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం
- పంచముఖ ద్వారాలు ఉన్న ఆలయం

టైమ్స్ఆఫ్ వార్త - మధిర

గర్భగుడిలోకి నేరుగా భక్తులు వెళ్లి స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం ఉండటంతో పాటు పంచముఖ ద్వారాలతో కాశీలో వలె పడమర వైపు వైరా నది ఉత్తర భాగంలో స్మశానం ఉండి చిన్న కాశీగా పేరుపొంది పవిత్ర క్షేత్రంగా, భక్తుల కోర్కెలు తీర్చే గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మధిరలోని శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయానికి అన్నీ ప్రత్యేకతలే



## శివలింగ విశిష్టత

తమిళనాడు రాష్ట్రంలోని మధురై పుణ్యక్షేత్రంలో శివలింగాన్ని ప్రతిష్టించేందుకు కాశీ నుండి రైలులో ట్రాన్స్ పోర్ట్ చేయబడిన శివలింగం మధురై కి చేరుకోవాల్సి ఉండగా, అనుకోని విధంగా మధిర రైల్వే స్టేషన్ కు చేరుకుంది. ఆ పరమశివుడే తన ఆత్మ రూపంలో మధిర లో కొలువుదీరేదుకు వచ్చాడని ప్రగాఢ విశ్వాసంతో నమ్మిన భక్తులు రైల్వేస్టేషన్లోనే శివలింగానికి పూజలు చేశారు. వెనువెంటనే ప్రతిష్టకు సన్నాహాలు కూడా చేశారు. కాశీ నుండి మధిరకు చేరుకున్న శివలింగాన్ని ప్రతిష్టించేందుకు మధిర పట్టణంలో పడమర వైరా నది ప్రవాహం ఉత్తరం స్మశానం కలిగి ఉన్న స్థలం ఎంచుకొని మధిర పట్టణ ప్రజలు శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయం పేరుతో 1965 మార్చి 1వ తేదీ శని త్రయోదశి రోజున ప్రతిష్టించారు. కాశీలో వలె నిత్య పూజలు అందుకుంటున్న విధంగానే మదిలో కూడా భక్తులచే నిత్య పూజ్యులు అందుకుంటూ మరో కాశి వలె ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా నిలిచింది. ఈ ప్రాంతాన్ని కాశీ అంతటి పవిత్రమైన స్థలమని ఇక్కడ భక్తులు విశ్వసిస్తారు. స్వామివారిని నెలకొల్పిన నాటినుండి నేటి వరకు కూడా అనేకమంది భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందింది తమ స్వహస్తాలతో భక్తులు ప్రతిరోజు అభిషేక నెరవేర్చడం ఎంతో ప్రాధాన్యత తో కూడిన అంశం. స్వచ్ఛమైన మనసుతో భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ నిత్య ధూప, దీప, నైవేద్యాలతో స్వామి వారు పూజలు అందుకుంటున్నారు.

## ఆలయ ప్రత్యేకత

ఈ ఆలయం గర్భగుడికి నాలుగు వైపుల ద్వారములు ఏర్పాటు చేయడంతో పాటు పై భాగం లో మరో ద్వారం ఉండటం భక్తులు స్వయంగా స్వామి వారికి అభిషేకం చేసుకునే అత్యంత అరుదైన అద్భుత అవకాశం ఈ ఆలయ ప్రత్యేకత. గర్భాలయంలోని శివలింగానికి నైరుతి మూలలో శ్రీ గురుదత్త స్వామి విగ్రహం ఉండటం ఇక్కడి విశిష్టత. అదేవిధంగా ఆలయంలో శ్రీ గంగాపారుతీ సమేత శ్రీ మృత్యుంజయ స్వామి వారి శివలింగముతో పాటు పార్వతీ దేవి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వర, శ్రీ పంచముఖ ఆంజనేయ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహాలతో ఉన్న ఈ దేవాలయం లో నవగ్రహాలు కూడా కొలువై ఉన్నాయి. ఈ దేవాలయం పక్కనే రజాకార్ల తూటాలకు అసువులు బాసిన కోతికి నిర్మించిన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం మరో విశిష్టత.

## శివరాత్రి జాతర

ప్రతి శివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు అత్యంత వైభవముగా తిరునాళ్లను నిర్వహిస్తారు. మహాశివరాత్రి, కార్తీక మాసం నెల రోజులు జరిగే ఉత్సవాల సందర్భంగా ఆ పరమశివుడే ఇక్కడ కొలువుతీరి ఉంటాడని భక్తులు విశ్వసిస్తారు. ప్రతి సంవత్సరం నిర్వహించే మహాశివరాత్రికి నేరుగా దేవాలయాలకు వెళ్లి శివలింగానికి అభిషేకాలు చేసే అవకాశం ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తజనం వేల సంఖ్యలో హాజరు కావడం ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం ఇక్కడి విశేషం. ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున అర్ధరాత్రి 12 గంటలకు మృత్యుంజయ స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహిస్తారు అదేవిధంగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భముగా భారీ ఎత్తున బొమ్మల దుకాణాలు జైంట్ వీల్స్ వివిధ రకాల వినోద కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తారు గత 59 సంవత్సరాలకు పైగా ఇక్కడ జాతర నిర్వహిస్తున్నారు. శివరాత్రి పర్వదినాన ఈ దేవాలయానికి ఎదురుగా ఉన్న వైరా నదిలో స్నానాలు చేసి మరణించిన తమ పెద్దలకు పిండ ప్రధాన చేసి మైల తీర్చుకోవడం మరో విశేషం.

## ఆలయ అభివృద్ధి

భక్తుల సహకారంతో లక్షలాది రూపాయలు వెచ్చించి 2021 వ సంవత్సరంలో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టి శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాలను ఈ ఆలయం నందు నూతనంగా ఏర్పాటు చేశారు. 2023 ఫిబ్రవరి 5వ తేదీన ఆలయ పనులు పూర్తిచేసి ధ్వజస్తంబాన్ని పునః ప్రతిష్ట చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వచ్చే కార్తీకమాసంలో ఈ దేవాలయము నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నెలరోజులపాటు ఎక్కడ భక్తులు వేలాదిగా వచ్చి అభిషేకాలు చేయటం విశేషం కార్తీక పౌర్ణమి మహాశివరాత్రి సందర్భాలలో ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలతో రాష్ట్రంలోనే ఒక గొప్ప పుణ్యస్థలం యాత్ర స్థలంగా ప్రభుత్వ పరంగా ఇటు ప్రజల్లో ప్రాచుర్యం నెలకొంది. స్వామివారిని దర్శించుకునే వారికి సకల పాపాల నివారణ కలుగుతుందని భక్తుల విశ్వాసం. దసరా నవరాత్రి ఉత్సవాలలో మహిళలు దేవాలయం వద్ద బతుకమ్మను ఉంచి అత్యంత వైభవం గౌరీదేవి పూజ నిర్వహించి, ఎదురుగా ఉన్న వైరా నదిలో బతుకమ్మల ను వదిలిపెడతారు.

# శివరాత్రి జాతరకు ముస్తాబైన మధిర శివాలయం

- నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం
- రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణం
- పూజలు నిర్వహించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు
- భారీగా హాజరుకానున్న భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - మధిర



మహాశివరాత్రి సందర్భంగా మధిర పట్టణంలోని వైరా నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయాన్ని శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. కాశి పవిత్రత కలిగిన మధిర శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా మార్చి ఏడో తేదీ నుండి 11వ తేదీ వరకు 5 రోజుల పాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మార్చి 7న ప్రత్యేక పూజలతో జాతర ప్రారంభం కానుంది మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు జరిగే స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీ స్థాయిలో భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను అందుకుంటారు. మార్చి 9 సాయంత్రం 6 గంటలకు రథోత్సవం, మార్చి 11 ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం కలదు. శివరాత్రి జాగరణ చేసేందుకు వచ్చిన భక్తులు వైరా నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన జాతరలో పిల్లలకు పెద్దలకు వినోదాన్ని కల్పించేందుకు జెయింట్ వీల్, డోరాతో బ్రేక్ డాన్స్, హంస, రైలుతో పాటు భక్తులకు వినోదాన్ని కలిగించే సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజికల్ నైట్ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు నందిని దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## ప్రత్యేక ఏర్పాట్లు చేశాం : ఈవో జగన్మోహన్ రావు

మహాశివరాత్రి సందర్భంగా మధిర శివాలయంకు వచ్చే భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి జగన్మోహన్ రావు ఆంధ్రప్రభ కి తెలిపారు. భక్తులకు తొక్కిసలాట జరగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నదిలో నీళు లేకపోవడం వల్ల పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేకంగా పైపులైను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా స్నానఘట్టాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులకు మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



బిజెపి సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

చేవెళ్ల గడ్డపై బిజెపి బలపరిచిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని శంకర్‌పల్లి మండల మహాలింగాపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గండు రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం రవీందర్ రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అవసరం ప్రజలకు ఎంతో ఉందని, తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది పేదలకు చెక్కుల పంపిణీ, ఎగ్జామ్ ప్యాడ్స్ వంటి సేవలు ఎన్నో చేస్తున్నారన్నారు. కేంద్రంలోఅధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం, కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని, రవీందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నూతన తహశీల్దార్ గా వి.సంధ్యారాణి బాధ్యతలు స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండల నూతన తహశీల్దార్ గా వి సంధ్యారాణి బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లాలో కలెక్టరేట్ లో ఉన్న సంధ్యారాణి జోనల్ బదిలీల్లో భాగంగా గురువారం చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ జగదీశ్వరరావు ములుగు జిల్లాకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ను నాయబ్ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్ ధర్మరాజు ఆమెను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# వెయ్యి రూపాయల కనీస పెన్షన్‌కీ కేంద్రం ఆమోదం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుల 180వ సమావేశంలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి ప్రతిపాదించిన వెయ్యి రూపాయల కనీస పెన్షన్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపిఎఫ్ఓ) రిటైర్డ్ బొగ్గు కార్మికుల పెన్షన్ వెయ్యి రూపాయలకి పెంచాలన్న ట్రస్టీ బోర్డు ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని దీంతో 1.2 లక్షల మంది రిటైర్డ్ బొగ్గు కార్మికులకు ప్రయోజనం చేకూరనుందని బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియా ద్వారా వెల్లడించారని తెలిపారు. బొగ్గు రంగంలోని పింఛన్ దారుల అంచనాలను నెరవేర్చి, కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ నెలకు వెయ్యికి పెంచేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని బొగ్గు శాఖ మంత్రి తన ప్రకటనలో తెలిపారన్నారు. 1998-కోల్ మైన్ పెన్షన్ స్కీం కింద దాదాపు 1.2 లక్షల మంది పెన్షనర్లకు నెలకు వెయ్యి రూపాయల పెన్షన్ పొందుతారని, తక్కువ పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు ప్రస్తుతం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు పొందుతారని వివరించారు. సామాజిక బాధ్యతను బలోపేతం చేయడంలో ఇది ముఖ్యమైన మైలురాయిగా ఆయన అభివర్ణించారు.

# కంఠమహేశ్వర దేవాలయ నిర్మాణానికి విరాళం


టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని గుండం రాజుపల్లి గ్రామంలో గౌడ కమ్యూనిటీ ఆధ్వర్యంలో కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి గౌడ కుల సంఘ సభ్యులు కమిటీ ఏర్పాటు చేసుకుని విరాళాలు సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కుంట శ్రీను దేవాలయ నిర్మాణానికి పది వెయ్యిల రూపాయల నగదు విరాళంగా అందించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

# కోటయ్యకు నామా పరామర్శ.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చింతకాని మండలం నేరడ సొసైటీ డైరెక్టర్ నన్నక కోటయ్య ని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఓదార్చి, డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నామ వెంట బిక్కసాని దామోదర్ రావు, సరిపూడి గోపి సందేశ్, సరిపూడి వెంకటేశ్వర్లు, నన్నక రవి తేజ, కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# నామాకు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు ని ప్రకటించిన శుభ సందర్భంగా వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్న సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి వెంకటి, గ్రామ అధ్యక్షులు శిలివేరు సైదులు .

# కనకాద్రి ఆలయంలో మారగాని ప్రత్యేక పూజలు

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం రాత్రి బెండలపాడు శివారులోని కనిగిరి గుట్టలపై గల కనకాద్రి ఆలయంలో అనపరెడ్డిపల్లి శివాలయ వ్యవస్థాపక ధర్మకర్త, మారగాని శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వేద పండితులు వివిఆర్కె మూర్తి ఆలయాల అంచనాలతో శ్రీనివాసరావుకు సాగర స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి కాకతీయుల కథలను పరిశీలించారు. ఆలయ విశిష్టతను వేద పండితుల ద్వారా తెలుసుకొని పునర్నిర్మాణ బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బొర్రా సురేష్, భక్త బృందం ఉత్సవ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-03-2024


# మహాశివరాత్రికి ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై మాచినేని రవి

### బెండలపాడు వీరభద్ర స్వామి జాతర సందర్భంగా పలు సూచనలు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ





బెండలపాడు గ్రామ శివారు అడవి ప్రాంతంలో ఉన్న కనిగిరి గుట్టల్లో వేంచేసి ఉన్న శ్రీ పల్లేరు వీరభద్ర స్వామి దేవాలయాన్ని గురువారం చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ గుట్టపైనే ఉచిత భోజనం, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. శుక్రవారం రాత్రి జరిగే కళ్యాణానికి భక్తులు భారీ సంఖ్యలో రానున్న నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తును సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తులందరూ పండుగను సంతోషకరమైన వాతావరణం జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, విప్పర్ల వేణు శర్మ, కమిటీ నిర్వాహకులు బొర్రా సురేష్, ఫజల్ బక్స్, రెడ్డి, పెద్ద వెంకటేశ్వర్లు, నాగ, హెడ్ కానిస్టేబుల్ రవి కానిస్టేబుల్ కోటి, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామాను కలిసిన చంద్రుగొండ మండల బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం ఖమ్మంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ఎన్నికైన ఎంపీ నామా నాగేశ్వరరావును చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ విజయంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) సీనియర్ నాయకులు జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, తిప్పనపల్లి ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుగులోతు రాందాస్, మండల ఉపాధ్యక్షులు మద్దిరాల చినపిచ్చయ్య సత్తి నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండ్ల అంజన్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామరాజు,బెండాలపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా జానకి రాములు, దామరచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు బీరకాయ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సానిక మల్లేష్, కేలోత్ శ్రీనివాస్ నాయక్, తాళ్ళ వెంకటరత్నం, యువజన నాయకులు లంక మధు, ఇస్లావత్ వెంకటేశ్, దుంప అర్జున్, బండ పాషా, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదిలో భవిష్యత్‌కు పునాదులు.



### నోడల్ అధికారి బియల్ యన్ చారి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె విద్యార్థుల భవిష్యత్ కు తరగతి గదిలో నే పునాదులు వేయాల్సిన అవసరం ఉందని నోడల్ అధికారి బి ఎల్ ఎన్ చారి అన్నారు గురువారం మండల పరిధిలోని బుర్క చర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాల స్వపరి పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులు బోధించే విద్య తో పాటు తల్లిదండ్రుల స్థితి గతులను అర్థం చేసుకొని మారుతున్న పరి స్థితులకు అనుగుణంగా బతుకును గొప్పగా తీర్చి దిద్దుకోవడమే లక్ష్యం గా విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని కోరారు. స్వపరి పాలన కార్యక్రమం లోఉపాధ్యాయులుగా విద్యార్థులు వివిధ పాత్రలలో పాల్గొన్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బోధన చేసి తమలోని బోధన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాత్రలో అమూల్య, కలెక్టర్ గా అనూష, డీఈవోగా బాలాజీ, యం ఇ ఓ గా గౌతమి,ప్రధానోపాధ్యాయులు గా సూర్య తేజ, సర్పంచిగా నిఖిల్ ఉపాధ్యాయులుగా పల్లవి ,సహస్ర రితీష్, భార్గవి,మల్లీశ్వరి, మాన్విత బోధన చేశారు ఈ కార్యక్రమం లో ఏ వెంకన్న, ఉపాధ్యాయులు సింహాద్రి, రాము సురేష్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన సోమలింగేశ్వర ఆలయం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలంలోని దొరికె గ్రామ శివారులో నీ సోమలింగేశ్వర ఆలయం పునర్నిర్మాణ పనులు పూర్తయి శివరాత్రికి ముస్తాబయింది. ఆలయ పునర్ని ర్మాణ పనులను పోచారం శంభు రెడ్డి దగ్గరుండి పనులను చేయించారు. శివరాత్రికి సోమేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువ కానున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.

### సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పోచారం శంభు రెడ్డి..

సోమేశ్వర ఆలయంలో నూతనంగా విగ్రహాల ప్రతిష్ట కార్యక్ర మంలో భాగంగా గురువారం పోచారం శంభు రెడ్డి దంపతులు యజ్ఞ యాగాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి సతీమణి పుష్ప, పోచా రం కుటుంబ సభ్యులు, తదితరులు, భాగస్వాములయ్యారు.

### మధుసూదనానంద సరస్వతి స్వామికి స్వాగతం పలికిన అర్చకులు..

సోమలింగేశ్వర ఆలయానికి విచ్చేసిన నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామీజీకి ఆలయ అర్చకులు సంతోష్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, శివదీక్ష మాలధారణ స్వాములు, మాతాస్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

# బుడి మీ సొసైటీ డైరెక్టర్లు కాంగ్రెస్లో చేరిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని బుడి మీ సొసైటీలో నీ బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు డైరెక్టర్లు గురువారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా గా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధా రంగ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు, సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు నారాయణ, విటల్, బాలరాజ్, మరియమ్మ, నగేష్, రవి, తదితరులు, పాల్గొన్నారు.

# కొత్త బాద్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం కొత్తబాధి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సహకారంతో సుమారు 5 లక్షలతో సీసీ రోడ్డు సాంక్షన్ కావడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు గురువారం భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రావు , మండల ప్రెసిడెంట్ మంత్రి గణేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాల్రా రఘు , జీవన్, షరలి ఖాన్, ఆనంద్, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# బుడిమి సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టనున్న సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని బుడి మీ సొసైటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా ఒకరు మృతి చెందడంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో 8 మంది చేరడంతో సొసైటీ పై అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ దించి వేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రణాళికలు చేసి పెట్టారు. సొసైటీ చైర్మన్ గా ఎన్నికైనందుకు మధుసూదన్ రెడ్డికి మార్గం సుగమమైనట్లు తెలుస్తుంది.

# మహిళలకు ముగ్గుల పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండల సమైక్య కార్యాలయం నందు మహిళలకు గురువారం ముగ్గులు, మెంది పోటీలు నిర్వహించారు. ఓటరు అవగాహన సదస్సులో భాగంగా మండలంలోని ప్రతి మహిళ ఓటు హక్కును వినియోగించుకోవాలని, 18 సంవత్సరాల పైబడిన వారు ఓటు ను నమోదు చేసుకోవాలని ఏపిఎం రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు అంజయ్య, నరేందర్ రెడ్డి, కృష్ణంజలి, లత, శ్రీలత అకౌంటెంట్ రమేష్, సీఎలు పాల్గొన్నారు

# ఏ. ఎస్. ఆర్. ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విజయ స్ఫూర్తి మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గురువారం రోజున ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బోర్లమ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలో విజయ స్ఫూర్తి మోసం చేపట్టారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఐ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరలో ఉన్నందున, ప్రణాళికను సిద్ధం చేసుకుని ,ప్రణాళిక కు అనుగుణంగా ఇష్టపడి చదువుకోవాలని, ఈ సమయంలో సమయం చాలా కీలకమైంది,మీకోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదిస్తువిన్నారు,ఉపాద్యాయులకు,మీ తల్లిదండ్రులకు ,మీ గ్రామానికి మంచి పేరు తెచ్చేవిధంగా చదువుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్స్,ప్యాడ్ లు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాలసంతోష్,ఉపాద్యాయులు శ్రీనివాస్ గౌడ్,సరిత,నీరడి ఆనంద్, గంగాధర్,శ్రవణ్, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మన్నే సాయి ప్రసాద్,సగుగోవర్ధన్, తదితరులు, పాల్గొన్నారు.

# ఇబ్రహీంపేట్ గ్రామంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని ఇబ్రహీం పెట్ గ్రామంలో గురువారం మహిళ దినోత్సవాన్నిపురస్కరించుకుని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ అధికారిని ,గ్రామ అంగన్వాడి కార్యకర్తలు , ఆశ,గ్రామ పంచాయితీ శానిటరీ సిబ్బంది నీ స్థానిక ఎంపీటీసీ సభ్యులు కళావతి హోన్మండ్లు,ప్రత్యేక అధికారి ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి,లు సంయుక్తంగా పూల మాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీటీసీ కళావతి నీ ప్రత్యేక అధికారి ,పంచాయతీ కార్యదర్శి నవీన్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని ,మహిళ లేనిదే మానవుని మనుగడ లేదని అన్నారు. ప్రతి పురుషుని జీవితంలో మహిళ పాత్ర కీలకం అన్నారు. ఇంట బయట స్త్రీ పాత్ర వర్ణించలేనిది కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి,పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శాభోద్దిన్,పోస్టల్ అధికారిని ,అంగన్వాడి కార్యకర్తలు సరిత,శివగంగ,కరోబరి చాంద్ పాషా శానిటరీ సిబ్బంది గంగవ్వ,ఈరవ్వ,సాయవ్వ లు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై ఖాతాదారులకు, గ్రామస్తులకు నిజామాబాద్ రీజినల్ మేనేజర్ పురం నవీన్ కుమార్, ఎస్ఎంఓ రవి కుమార్ అవగాహన కల్పించారు. నాబార్డ్ ఆధ్వర్యంలో మేనేజర్ అశోక్ రెడ్డి అధ్యక్షతన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపా దించిన వాటికి విలువను,గుర్తింపును తీసుకవస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం వివిధ రకాల చేతివృత్తులు చేసే మహిళకు ముద్ర యోజన పథకం కింద రూ. 3,50,000 వేలు పదిమంది మహిళలకు రుణాలను అందించారు. అలాగే జీవనజ్యోతి పథకం కింద మృతి చెందిన అరిగె సాయిలు భార్య రాధకు రెండు లక్షల రూపాయలు అందించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అశోక్ రెడ్డి, నాబార్డ్ ఎఫ్ఎల్ సి కోఆర్డినేటర్ మురళి మోహన్,ఫీల్డ్ ఆఫీసర్ భిక్షపతి,అకౌంటెట్ దస్తగిరి నాయక్,మాజీ సర్పం చులు, ఎంపీటీసీలు సెర్ఫ్ సీసీలు, సీఏఓ లు డ్వాక్రా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-03-2024


# మంత్రి పొన్నం చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్టీసీ డిపో మేనేజర్ సరితా దేవి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ సరితా దేవి గురువారం హైదరాబాదులో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పందరి, అతి క్, సాజిత్, అహ్మద్, ల ఆర్టీసీ ఉద్యోగులు వారు చేస్తున్న అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

# కాలువ పూడిక తీత పనులను చేయించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం చందూరు మండలం మేడిపల్లి తాండా సమీపంలోని లక్ష్మీ సాగర్ రిజర్వాయర్ ను గురువారం పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి .కాలువలో మట్టి పేరుకుపోవడంతో ఆయకట్టులోని భూములకు సరిగ్గా నీరందడం లేదని పోచారం కి తెలిపిన రైతులు. రైతుల సమస్యను తెలుసుకున్న పోచారం ప్రభుత్వ నిధులు రావడానికి ఆలస్యం అవుతుందని, రైతులకు ఇబ్బందులు లేకుండా స్వంత ఖర్చులతో వెంటనే జెసిబి ని ఏర్పాటు చేయించి పూడిక తొలిగించే పనులను ప్రారంభించారు.స్వంత ఖర్చుతో కాలువను బాగు చేయిస్తున్న పోచారం కి రైతులు ధన్యవాదాలు తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పోచారం వెంట ఉన్నారు.

# శివరాత్రి కి ముస్తాబైన శివాలయం

## శివరాత్రికి భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తి







టైమ్స్ ఆఫ్ వార్త – బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన కాశి విశ్వనాథ శివాలయంలో శివరాత్రి సందర్భంగా ముస్తాబయింది. ఈ మఠానికి కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతం నుండి అనేకమంది భక్తులు ఉన్నారు ఈ ప్రాంతాల నుండి అనేక వేలమంది భక్తులు పాల్గొంటారు కేదారేశ్వర శివాలయంనమూనా ఏర్పాటు చేశారు. ఆ శివునికి ప్రతివేక్తి చేత నీటిని వేయించే విధంగా ఏర్పాటు చేశారు. రాత్రి శివ కళ్యాణ మహోత్సవా జరుగుతుంది, పార్థివ శివలింగానికి రుద్రాభిషేకం, తదనంతరం సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామి యొక్క అమృత వచనం జరుగుతుంది. ఏకాదశి అనంతరం ఉదయం నుండి అన్నదాన కార్యక్రమం, సాయంత్రం రథోత్సవం, మూడో రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది, అని సద్గురు బండాయప్ప సంస్థాన్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సోమయ్య స్వామి తెలిపారు.

# బాన్సువాడలో లైఫ్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ ఆసుపత్రిని గురువారం మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. మాజీ సభాపతి, ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రిని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముజీబ్, నాయకులు అమీర్ చావుస్, తదితరులు, పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్

## జీరో బిల్ పొందిన వినియోగదారుడు అనిల్...

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకం, ఉచిత విద్యుత్ అమలులో కి వచ్చిన తరుణంలో కూకట్పల్లి డివిజన్ లోని దయారుగుడాకు చెందిన అనిలకుమార్ కు ఈ నెల జీరో బిల్లు రావడంతో తన ఆనందాన్ని కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ తో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మేకల రమేష్, గూడెపు నాగరాజు, సునీల్ యాదవ్, రాజేందర్, జ్యోతి, భాను, మేఘనత్ సురేష్ పాల్గొన్నారు...



# పురుషులతో సమానంగా మహిళలకు గౌరవం దక్కినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత

## సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ చిన్మయి తమ్మారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:









నేటి మహిళ సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో తన ప్రతిభను చాటుతుందని అయినా మహిళకు సమాజంలో తగిన గుర్తింపు దక్కడం లేదని,మహిళల ప్రతిభకు గుర్తింపు దక్కిన రోజే నిజమైన మహిళా దినోత్సవం సాకారం అవుతుందని సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ చిన్మయి అకాడమీ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ డాక్టర్ చిన్మయి తమ్మారెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జ్యోత్స్న ప్రభ అధ్యక్షతన ఆస్టోరీయా(వేట పక్షి మహి ళలలో పోరాట పటిమ) 2024 ఉమెన్స్ డే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఐసీసీ మార్గదర్శక్,ఎన్.ఎస్.ఎస్ మహిళా అధికారిని డాక్టర్ జహీదాబేగం,సేఫ్టీ వింగ్ పర్యవేక్షకురాలు డాక్టర్ జి.సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ డా. చిన్మయి తమ్మారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె కళాశాల విద్యార్థినిలు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదని,స్త్రీ లేకపోతే గమనం లేదని,స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని,ఒక స్త్రీ తల్లిగా లాలిస్తూ చెల్లిగా తోడుంటూ భార్యగా బాగోగులు చూసుకుంటూ కుటుంబ భారాన్ని మొత్తం తన భుజస్కంధాలపై వేసుకొని సర్వం త్యాగం చేస్తుందన్నారు. పురుషులతో సమానంగా మహిళలు తమ ప్రతిభను చాటుతున్న స్త్రీలకు సరైన గౌరవం దక్కడం లేదని ఆమె వాపోయారు. సమాజంలో అన్ని మారుతున్న మహిళల పట్ల పురుషుల ఆలోచన ధోరణి మారడం లేదన్నారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమన్నారు. అందుకే ఐక్యరాజ్యసమితి మార్చి 8వ తేదీన ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పెద్దలు చెప్పి న నానుడి నగ్నసత్యం అన్నారు. స్త్రీ ని దేవతగా పూజించకపోయిన పరవాలేదు కానీ స్త్రీ కూడా పురుషునితో సమానమని వాస్తవాన్ని గుర్తిస్తే చాలన్నారు.నేటి సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తూ తమ స్వశక్తితో ముందడుగు వేస్తూ ఉన్నత శిఖరాలను చేరుకుంటూ స్త్రీ శక్తిని లోకానికి చాటుతున్నారన్నారు. మహిళలు ఒక ప్రక్క తమ ఇంటి బాధ్యతను నిర్వర్తిస్తూనే మరోవైపు విద్యా వైద్యం వ్యాపారం రాజకీయాలు క్రీడలు నటన టెక్నాలజీ బ్యాంకింగ్ రంగాల్లో రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు రంగం ఏదైనా కష్టం ఎంతైనా ఉన్నత శిఖరాలను చేరుకొని పురుషులకు తామేమి తీసిపోమని స్త్రీ శక్తి చాటి చెప్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని ఆ దిశగా ముందడుగు వేయాలని డాక్టర్ చిన్మయి తమ్మారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఐసీసీ మార్గదర్శక్,ఎన్ఎస్ఎస్ మహిళా అధికారిని డాక్టర్ జహీదాబేగం మాట్లాడుతూ మహిళలు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి,నిత్యం నూతన విషయాలపై పట్టు సాధించి అన్ని రంగాల్లో తాము ముందు వరుసలో ఉంటామనే సందేశాన్ని సమాజానికి చాటి చెప్పాలన్నారు. సేఫ్టీ వింగ్ పర్యవేక్షకురాలు డాక్టర్ జి.సునీత కార్యక్రమానికి వందన సమర్పణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణంగా నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిహెచ్ గిరి సాగర్ ప్యానెల్‌ని అభినందించిన సీపీఎం పార్టీ

## నూతన కమిటీ పేద ప్రజలకు అండగా నిలబడాలి.. : కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం ఎన్నికలు జరిగాయి. ఈ అసోసియేషన్ ఎన్నికల్లో సిహెచ్ గిరి సాగర్ ప్యానెల్ విజయం హర్షించదగ్గ విషయమని మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఒకే ప్యానెల్‌లో ముగ్గురు గెలవడం మార్పుకు కారణమని అన్నారు ఇందిరానగర్ బస్తీలో పేద ప్రజలకు కార్మికులకు చేదోడు వాదోడుగా నిలవాలని బస్తి అభివృద్ధిలో నడవాలని అభివృద్ధి పథంలో నడవడం కోసం ఎర్రజెండా ఎప్పటికైనా పేదల పక్షాన నిలబడతామన్నారు. 40 సంవత్సరాలుగా నివాసముంటున్న, పేద ప్రజలకు అండగా నిలబడాలని నూతన కమిటీని కోరడం జరిగింది తదనంతరం ప్రేసిడెంట్ గా గెలిచిన సిహెచ్. గిరిసాగర్ కార్యదర్శిగా, ఎం. అర్జున్ కోశాధికారిగా గెలిచారు. బి.రాజులు ను అభినందించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎం.సతీష్ కుమార్, ధర్మారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిలబెడుతం...

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మరియు మొగులమ్మ కాలనీలో బస్తీలో ఉన్న సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఆయా కాలనీలలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించారు అనంతరం సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు,శశిధర్,రవి,రెహమాన్,లింగం,రఫీ,శివ,రాజా,బాలు మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌లో భారీ గా చేరికలు...

## మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ...బండి రమేష్

## పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి.. బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వనజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది తో ఆమె కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడానికి, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్న నేతలకు నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలుకుతున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు తోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విశేష స్పందన రావడం హర్షణీయమని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అధికార దాహంతో దోచుకు తిన్నది కాకుండా కేవలం మూడు నెలలు కూడా గడవకముందే కాంగ్రెస్ పార్టీ నీ అప్రతిష్టపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు టిఆర్ఎస్ పార్టీని వారు చెప్పే మాటలకు ప్రజలు వినే స్థితిలో లేరని ఈ సందర్భంగా కొన్ని యాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళా నాయకురాళ్ల కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,రాష్ట్ర మహిళా నాయకురాలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుష్ప రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ, బీ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, సాధు ప్రతాప్ రెడ్డి కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, స్వరూప, మేకల, మైఖేల్, దేవ సహాయం, సంజీవరావు, ఫణింద్ర, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఎఫెక్ట్: మండుతున్న పండ్ల ధరలు


టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

మాహా శివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా పండ్లు, కూరగాయాల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని అంటాయి. శివరాత్రి సందర్భంగా పండ్ల మార్కెట్లకు భక్తులు పోటేత్తడంతో వ్యాపారులు ఒక్కసారి ధరలను పెంచేశారు. దీంతో పండ్ల ధరలను చూసి నగరవాసులు ఒక్కసారిగా అవాక్కు అయ్యారు. శివరాత్రి పర్వదినం రోజున శివుడికి ఉపవాస దీక్షలు పాటించే భక్తులందరు సాయంత్రం వేళల్లో పండ్లతోనే దీక్షను విరమిస్తారు. దాదాపు ఎప్పుడో గాని పండ్ల ముఖం కూడా చూడని నిరుపేదలు సైతం పండుగ పూట పండ్లను కొంటారు. దీంతో వ్యాపారులు దీనిని అసరాగా చేసుకుని అన్ని పండ్ల ధరలను ఏకంగా రెండితల నుంచి ఐదింతలకు వరకు పెంచారు. ప్రధానంగా ఆపిల్, కమలం, అరటి, పుచ్చకాయ, అంగూర్, కర్జూరపండ్ల ధరలు అమాంతగా పెంచారు. మరోవైపు కూరగాయాల ధరలు సైతం భారీగా పెరిగాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-03-2024
8

## ఐనవోలు మల్లన్నకు మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీస్వామి వారిని అశ్వవాహనంపై దేవాలయ మాడవీధులలో (అశ్వవాహన సేవ) ఊరేగించారు. అనంతరం గవ్యాంతపూజలు, వాసుపూజ, పర్యగ్నికరణ, రుద్రహోమము, ప్రాతరౌపాసన, బలిహరణలు, పర్యగ్నికరణ, అష్టోత్తర (108) శతకలశార్చన, మహన్యాసపూర్వక మహారుద్రము, అనంతరం శేషవాహన సేవలు కార్యక్రమాలని నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషీ, ప్రత్యేక వేదపండితులు శ్రీకాంత్ శర్మ, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక మెడిటేషన్‌తో మానసిక ఒత్తిడిని జయించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:





హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో గురువారం సాయంత్రం నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో బ్రహ్మ కుమారి శివరాత్రి ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన స్టాల్స్ ను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. మొత్తం స్టాళ్లంతా పరిశీలించి, మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితంలో ఆధ్యాత్మికత, మెడిటేషన్ ప్రతి ఒక్కరి జీవితంలో దినచర్యగా పాటించి, మానసిక ఒత్తిడిని జయించి, ప్రశాంతతను పొందవచ్చని అన్నారు. ఎన్ని కోట్లు సంపాదిం చిన బ్రహ్మకుమారిలా ప్రశాంతమైన జీవితం రాదన్నారు. హనుమకొండ సెంటర్ నిర్వాహకురాలు విమల మాట్లాడుతూ... శివరాత్రి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భక్త మహాశయులందరూ అధిక మొత్తంలో పాల్గొని, లాభాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ సబ్ జోన్ ఇంచార్జ్ సబిత బెహెన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఏడో డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, బ్రహ్మకుమారిస్ సుధాకర్, బ్రహ్మకుమారి సత్యనారాయణ, బ్రహ్మకుమారి సునీత, బ్రహ్మకుమారి జ్యోతి, బ్రహ్మకుమారిస్ చారి, బ్రహ్మకుమారిస్ ధర్మం, బ్రహ్మకుమారిస్ వేల్పుల రమేష్, బ్రహ్మకు మారిస్ సాంబయ్య తదితరులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళల సేవలు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి


మహిళా ఉద్యోగులు పురుష ఉద్యోగులతో సమానంగా సేవలందిస్తున్నారని దంతాలపల్లి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దివాకర్ రాయి అన్నారు. మండల కేంద్రంలోని స్వయంకృషి మండల సమాఖ్య కార్యాలయంలోనీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దివాకర్ రాయి మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఇంటిని చక్కదిద్దినట్లే సమాజ మార్పునకు దోహదపడాలని సూచించారు. మహిళ ఉద్యోగుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు అంకం లావణ్య, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు డి. వెంకన్న, బి.వేకన్న, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, రమ, శ్రీదేవీ, పద్మ, పుష్ప లత, పర్శయ్య, రజిత, రమ, సోమశేఖర్, మహిళలు పాల్గొన్నారు.

# కబ్జాలకు గురౌతున్న వాక్ఫ్ బోర్డ్ భూములను రక్షించండి

- హద్దురాళ్ళను నాటి ప్రోహబిటరీ ప్రాపర్టీ రిజిస్టర్ లో లాక్ చేయండి
- స్పెషల్ దీప్తి కలెక్టర్ జగన్నాధరావుకు వినతి పత్రం
- యాదాద్రి జిల్లా కలెక్టరేట్ ముందు సామూహిక నిరాహార దీక్ష
- ముస్లిం, దళిత సామాజిక వర్గాల ఆధ్వర్యంలో సర్పంచి భోజనాలు







always to have been null and void and no effect shall given to such ... istration.

As it is clear the land located in Sy.Nos.913 and 963 of Bhongir (v) measuring Ac.3.36gts. is Peerla Inam which is for religious institution purpose and covered by 1994 amendment Act. In view of the amendment issue of occupancy right certificate in favour of respondent No.2 is null and void. Hence it is cancelled as it was given subsequent to date of amended act coming in to operation. Hence occupancy right certificate ... in favour of respondent No.2 is cancelled. Sub.Collector Bhongir is directed to take action as per provision of amended act. The points raised by appellants are answered accordingly and changes carried out giving effect occupancy right certificate granted to respondent No.2 here by cancelled. Appeal is disposed off accordingly.

//Attested//
SUPERINTENDENT.

K.S.JAWAHAR REDDY, IAS.
JOINT COLLECTOR, NALGONDA.

To
The Appellants, through their Counsel ... Reddy, Advocate, Nalgonda.
Copy to the Respondent, through his Counsel ... P.Chandra Bhaskar Reddy, Advocate, Nalgonda.
Copy to the Sub-Collector, Bhongir.
Copy to the Mandal Revenue Officer, Bhongir.
Copy to Stock File.



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ గ్రామాలపరిధిల్లో కలిగి ఉన్న వందలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాలకు గురవుతున్న రెవెన్యూ యంత్రాంగం చట్టపర చర్యలు చేపట్టడంలో విఫలమై విఫలమౌతుందంటూ యాదాద్రి జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా వక్ఫ్ బోర్డ్ భూముల పరిరక్షణ వేదిక, రాష్ట్ర అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరా హార దీక్షను గురువారం చేపట్టారు. వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ అధికారి తహసిల్దార్ అయినప్పటికీ, అసాంఘిక శక్తులు కోట్లాది రూపాయల విలువ చేసే వక్ఫ్ బోర్డు భూములపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతుంటే, ఒక వైపు రెవెన్యూ యంత్రాంగం, మరోవైపు సబ్ రిజిస్టర్లు నిబంధన కు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ పరాయి వ్యక్తుల వరం చేస్తున్నారని, రాష్ట్ర ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షులు ఎండి జాంగిర్, జిల్లా వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఏం ఎ ఇక్బాల్, ఆరోపించారు. రాజకీయ ప్రాబ ల్యం కలిగిన ఖజాదారులకు అధికారులు వత్తాసు పలకడం తో కోట్లాది రూపాయల విలువచేసే వందలాది ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూములు కేవలం రెవిన్యూ ఖాస్రా పహనీలలో, ధరణిలలో ఉన్నప్పటికీ అన్యక్రాంతం ఎలా అవుతున్నాయని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వారు అధికారంలో రావడానికి ముస్లిం మైనార్టీ ఓట్లను ఒక పద్ధతి ప్రకారం వాడుకుంటుంది తప్ప వారి హక్కుల పరిరక్షణ కోసం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. వారు అధికారంలో రాగానే మైనార్టీలను కరివేపాకుల అధికారానికి దూరంగా ఉంచి తామే మైనార్టీ హక్కుల పరిరక్షకులమని, లౌకికవాద పరిరక్షణ తమతోనే సాధ్యమంటూ ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్ప అట్టడుగు వర్గం ముస్లిం కోసం చేసింది ఏమీ లేదని వారు విమర్శించారు. సమాజంలో 18 నుండి 20% ఓట్లు కలిగిన ముస్లిం మైనార్టీలు కలిగి ఉన్న వక్ఫ్ బోర్డ్ భూములను గుర్తించి, రెవెన్యూ రికార్డు ప్రకారము హద్దురాళ్ళు నాటి పరిరక్షిస్తే పేద మైనార్టీలు వాటిలో నిర్మానాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి గడిపే అవకాశాలు మెల్లిగా ఉన్నాయని అన్నారు.

### యాదాద్రి వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఖయ్యుం ఖాన్ పై చర్యలు చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ ఖయ్యూమ్ ఖాన్ అత్యంత అవినీతిపరుడని నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులందరూ ఆరోపించారు. యాదాద్రి ప్రజలకు అందుబాటులో ఉండకుండా కోట్లాది రూపాయల విలువ చేసే వక్ఫ్ బోర్డ్ భూములు అన్యక్రాంతమవుతు న్నాయని చేసిన ఫిర్యాదులపై తనకు తానే సమస్య సృష్టించి లక్షలాది రూపాయలు దండుకొని కనిపించకుండా పోతాడని వారు ఆరోపించారు. భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 913 లో 2ఎకరాల18 గుంటలు, సర్వే నెంబర్ 963 లో ఎక్కడం 18 గుంటల పీర్ల ఇనాం భూమిగా అప్పటి ఉమ్మడి జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి (ఐ ఏ ఎస్) కేసు నెంబర్ సి3/ఇనామ్/బి/28/1995.తేదీ.19-7-1997 లో సయ్యద్ బాతురుద్దీన్ మరియు ఆరుగు ఇతరులు కలిసి సింగర్ బోయిన సిద్దయ్య మరియు స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వేసిన కేసులో సుదీర్ఘ వాదనలు ప్రతివాదనాలు విన్న జాయింట్ కలెక్టర్ ఈ రెండు సర్వే నెంబర్లు కలిగి ఉన్న మ్యూజియంల 3ఎకరాల 36 గుంటల భూమిని పీర్లె ఐనా ం భూమిగా నిర్ధారిస్తూ, ఈ భూములపై అప్పట్లో సింగన బోయిన సిద్దయ్య తండ్రి మల్లయ్యకు జారీ చేసిన. ఓ ఆర్ సి (ఆక్యుపెన్సి రైట్స్ సర్టిఫికేట్) ను రద్దు చేస్తూ రెవెన్యూ రికార్డుల్లో యధావిధిగా సర్వేనెంబర్ 913, 963 ను పీర్ల ఇనాం భూములుగా నమోదు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేస్తూ కేసును కొట్టేయడం జరిగింది. తదనంతరం కమి షనర్ ఆఫ్ సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ హైదరాబాదులో నమోదైన కేస్ నెంబర్. సిఎస్ఎస్ ఎల్పి స్ ఎ2/712/1997 తేదీ.15-09-1997 లో కూడా సింగన బోయిన రివిజన్ పిటిషన్ కూడా కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి జరిగిన విచారణలో కూడా రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు విచారణ జరిపి ఈ భూములు ప్రభుత్వ ఇనాం భూములంటు బోర్డులు నాటి తదనంతరం కొందరు వక్ఫ్ బోర్డ్ ఇనస్పెక్టర్ మహమ్మద్ ఖయ్యూంతో కుమ్ముక్కై పోవడంతో కొందరు వ్యాపారస్తులు రాత్రికి రాత్రే బీహార్ ఒరిస్సా పని వాళ్ళతో దొంగ చాటుగా బేస్మెంట్ లేపారంటు యాదాద్రి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథరావుకు వినతిపత్రం సమర్పించారు. వెంటనే చర్యలు చేపడతానని ఆయన నాయకులకు హామీ ఇచ్చారు.

## ఘనంగా నారాయణ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు..


విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించాలి

ఏసిపి హనుమంతరావు, ఏజీఎం వేణుగోపాలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి







ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించి భారతదేశానికి వన్నె తీసుకురావాలని బాలానగర్ ఏసిపి హనుమంతరావు, నారాయణ స్కూల్ ఏజీఎం వేణుగోపాలరావు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్, మాధవరం కాలనీలోగల నారాయణ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో గురువారం ఆశోక గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు, బాలానగర్ ఏసిపి హనుమంతరావు, కూకట్‌పల్లి నారాయణ స్కూల్ విద్యా సంస్థల ఏజీఎం వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, నృత్య ప్రదర్శనతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు, క్రీడ రంగాలలో రాణించి ఇటు దేశానికి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఅన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను పాఠశాల నిర్వాహకులు మెమోంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ప్రత్యేక పూజలకు పర్వతాల శివాలయం సిద్ధం

ఆలయ చైర్మన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం ఐన పర్వతాల శివాలయంలో మహాదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా పర్వతగిరి మండల, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు వచ్చి దేవా దేవుడు మహా శివుడు స్వామి వారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో సర్కారుకు షాక్

మొదటి పేజీ తరువాయి)..

తీసుకున్న నిర్ణయంపై పిటిషన్ దాఖలు చేయవచ్చునని చెప్పింది. ఆ అర్హత దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణలకు ఉందని చెప్పింది. నిర్ణయం చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా లేనప్పుడు వివక్షతో ఉందని భావించిన వ్యకి హైకోర్టుకు రావచ్చునని రాజ్యాంగం చెబుతోందని వివరించింది. రాజ్యాంగంలోని 226 అధికరణం రక్షణ కల్పించిందని తెలిపింది. వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం పిటిషనర్లు కోర్టులో పిటిషన్ దాఖలు చేసే హక్కుందని చెప్పింది.ఎమ్మెల్సీలుగా నామినేషన్ వేసేందుకు 2023 జులై 31న మంత్రివర్గం గవర్నర్‌కు సిఫార్సు చేసిందనీ, వాటిని ఆమోదించడం లేదా తిరస్కరించడం లేదా అనుమానాలు ఉంటే వాటికి వివరణ ఇవ్వాలని సిఫార్సులను ప్రభుత్వానికి తిప్పి పంపడం వంటివి చేయాలన్న నిబంధన అమలు కాలేదని తప్పుపట్టింది. అయితే, రాజ్యాంగం ప్రకారం గవర్నర్‌కు ఉత్తర్వులు, ఆదేశాలు జారీ చేయలేమని స్పష్టం చేసింది. గవర్నర్‌కు కోర్టులు ఉత్తర్వులు జారీ చేయలేవని, రాజ్యాంగంలోని 361 అధికరణం ప్రకారం గవర్నరు కోర్టుకు జవాబుదారీ కూడా కాదని తెలిపింది. ఈ కేసులోని ప్రత్యేక పరిస్థితులు, వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని గవర్నర్ తగిన చర్యలు తీసుకుంటారని యోచిస్తున్నట్లు తీర్పులో వివరించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-03-2024


# రావి నారాయణరెడ్డి స్మారకార్థం బోల్లిపల్లిలో ఎడ్యుకేషనల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయండి

**యాదాద్రి జిల్లాను రావి నారాయణరెడ్డి నామకరణం చేయాలి**

**బీసీల జనాభా ప్రతిపాదికన విద్యా ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించండి**

**ఈనెల 9న చేపట్టే చలో బోల్లేపల్లి దీక్షానువిజయవంతం చేయండి**

**సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి



నాడు అణిచివేత,అక్రమాలు, దోపిడీకి గురౌతున్న ప్రజల విముక్తి కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి స్వగ్రామమైన బోల్లేపరిధిలో 100 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఎడ్యుకేషనల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ ఈనెల 9న చేపట్టే దీక్షకు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలంటు తెలుగు సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రహదారి బంగ్లాలో నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో పంజాల జైహింద్ గౌడ్, రావి వేణుగోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతు భూమికోసం, భుక్తి కోసం, అణగారిన ప్రజల సంక్షేమం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన ప్రజాస్వామిక వాది రావి నారాయణరెడ్డి అని కొనియాడారు. 1952 లో ప్రధమంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాటి ప్రధాని నెహ్రూ సాధించిన ఓట్లకన్న ఐదు లక్షల వోట్లమెజార్టీ సాధించి రావి నారాయణరెడ్డి అని అన్నారు. భవిష్యత్తు తరాల గుర్తింపు కోసం బొల్లేపల్లి గ్రామంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పంజాల జైహింద్ గౌడ్ కోరారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం రావి నారాయణరెడ్డి తనకున్న ఆస్తులను భూములను పంపిణీ చేసిన ఆదర్శనీయుడని వారన్నారు తెలిపారు. నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ నాయకులు నివసించే ప్రాంతాల్లో దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహా నాయకులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలంటూ దీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా రావి నారాయణరెడ్డి పేరిట బొల్లెపల్లిలో యూనివర్సిటీని సాధించేందుకు ఇప్పటికే దేశంలోని 29 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు 795 పార్లమెంటు సభ్యులకు లేఖలు పంపినట్లు వారు వివరించారు. ప్రజాస్వామ్యంలో నేటి రాజకీయాలు పెట్టుబడి వర్గంలోకి వెళ్లాయని సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితులు లేవని వాపోయారు. దేశంలోని జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసి, ఈబిసి, ఎంబిసి ల జనాభాకలిగివున్నది,జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ రామ్మోహన్ లోయ కలలుకన్నా సమాజం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైనదని పిలుపు ఇచ్చినారు. రావి నారాయణరెడ్డి పేరుతో యూనివర్సిటీ ఏర్పాటు చేయడమే గాక యాదాద్రి భువనగిరి జిల్లాను రావి నారాయణరెడ్డి జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు యాచకుల మాదిరిగా పదవులను అడుక్కోవడం కంటే పోరాడి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కామ్రేడ్ రావి నారాయణరెడ్డి ఆశయాలను సాధించేందుకు ఈ నెల 9న నిర్వహించే ఒకరోజు దీక్షకు పార్టీలకతీతంగా స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు, యువకులు, మేధావులు, కర్షకులు, కార్మికులు, మహిళలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సందెల శ్రీను, పట్కారి సత్యనారాయణ, కనుకుంట్ల బాబురావు, గుంతకండ్ల సురేష్, రీగన్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోరికలు తీర్చే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం

**ఆలయ కమిటీ సహకారంతో సర్వాంగ సుందరంగా, సకల సౌకర్యాలతో ఏర్పాట్లు**

**కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి







మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కు 9 కిలోమీటర్ల దూరమున, మహబూబాబాద్- మరిపెడ జాతీయ రహదారి మార్గములో కురవి మండల కేంద్రమునందు కొలువు దీరిన శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయము. చరిత్ర :- క్రీశ. 850 ప్రాంతములో వేంగి రాజధానిగా చేసుకొని పాలించు చాళుక్యుల సామంతులైన రాష్ట్రకూట రాజైన భీమరాజు ఈ కురవి( కురవి అనగా గోరింటాకు లేదా ఎరుపు అని అర్థము) నగరమును రాజధానిగా చేసుకొని పాలించు చున్న కాలములో భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయము నిర్మించి నట్లుగా చారిత్రక ప్రతీతి. తదనంతరము కాకతీయ తొలి స్వతంత్ర రాజైన ఒకటవ బేతరాజు జీర్ణోద్ధరణ గావించినట్లు ఆతర్వాత రెండవ బేతరాజు ఈ కురవి నగరమునకు ఆనుకొనియున్న పెద్ద తటాకమును త్రవ్వించి నట్లు చరిత్ర తెలుపుతున్నది. సకలశక్తిమూర్తి వరాల ప్రదాత అయిన శ్రీ వీరభద్రస్వామివారు పడమటముఖుడై దశహస్తుడై, త్రి నేత్రుడై, రౌద్రపరాక్రమములతో విలసిల్లుతూ దక్షిణ హస్తములలో ఒకటవ హస్తములో ఖడ్గము, రెండవ హస్తములో త్రిశూలము మూడవ హస్తములో పుష్పము, నాలుగవ హస్తములో గధ , ఐదవహస్తములో దండము, వామ హస్తములందు ఒకటవ హస్తములో ధమరుకము, రెండవ హస్తములో సర్పము, మూడవ హస్తములో విల్లు, నాలుగవ హస్తములో బాణము మరియు ఐదవ హస్తములో ముద్గరము ధరించి భక్తుల పాలిటి కల్పతరువుగా, పిలిచిన పలికే దైవముగా వెలుగొందుచు న్నాడు. సమస్తములైన భూత, ప్రేత పిశాచ గణాలు, శాకినీ,ఢాకినీ, కామినీ, వంటి ప్రమాధ గణ పిశాచాలు ఈయన అధీనము. రుద్రగణాలు ఈయనను సేవి స్తాయి. విపత్కర సమయంలో దిక్కుతోచని పరిస్థితిలో భక్తులను ఆదుకొనే పరమభోళామూర్తి. సమస్త క్షుద్ర గణాలకు వీరభద్రు డంటే పరమ భయం. స్వామిని తలంచిన వారికి, సేవించిన వారికి పిశాచ బాధలు, సర్వధోషాలు,క్షుద్ర శక్తులు దరిజేరవు. శ్రీ స్వామివారి కుడివైపు కొద్ది సమీపములో విజయగణపతి వెలసియున్నాడు. శ్రీ స్వామివారి పాదముల క్రింద నందీశ్వరు డు శ్రీ స్వామివారి వాహనముగా వెలసి యున్నారు. శ్రీ వీరభద్రస్వామివారి ఆయుధం పేరు పట్టేశం. శ్రీ స్వామివారికి ఎడమవైపు చతుర్భుజములు కలిగి శ్రీ భద్రకాళీ అమ్మవారు వెలసియున్నారు. శ్రీ భద్రకాళీ అమ్మవారికి కుడివైపు మొదటి హస్తమున త్రిశూలం, రెండవ హస్తములో సల్పసిద్ధితో హృదయాన్ని స్పందింప చేయునట్లుగా సదా అభయమిస్తూ వామహస్తములలో మొదటి హస్తములో పద్మము, రెండవ హస్తముతో భువిని శాశ్వితముగా నిలుపుమని ఆశీర్వదించినట్లు దర్శినమిచ్చుచున్నది. శ్రీ స్వామివారి మండపములో సమాంతర ముగా ఇరువైపుల పరమశివుడు (లింగాకారములో) వెలసియున్నాడు. మండపము లో దక్షిణ భాగమున సప్తమాతృ కలు వెలసియున్నారు. ఈ ఆలయమునకు దక్షిణ దిశలో ప్రకారము బయట శ్రీ భద్రకాళీ అమ్మవారు స్వయం వ్యక్త మూర్తిగా వెలసి భక్తుల కోర్కెలను తీర్చి అనేక పూజలం దుకొనుచున్నది. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ వీరభద్రస్వామి ఉత్సవాలు మహాశివరాత్రి అంకురార్పణతో మొదలై 16 రోజుల పండుగ వరకు నిత్యము వేలాది భక్త జన సందోహం లో విలసిల్లుతూ ఉంటారు. నేడు జరిగే భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, ఆలయ కమిటీ సహకారంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా,సకల సౌకర్యాలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# శివ నామ స్మరణతో మార్మోగుతున్న శైవ క్షేత్రాలు

**వివిధ గ్రామాల్లో ముస్తాబైన శివాలయాలు**

**భక్తి పారవశ్యంలో శివ భక్తులు**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి






మహాదేవుని పవిత్ర దినం మహాశివరాత్రికి మహబూబాబాద్ జిల్లా లోని శివాలయాలు ముస్తాబయ్యాయి.నేడు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో నాలుగు రోజుల ముందు నుంచే ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు.చిన్న గూడూరు మండలంలోని శివాలయంలో శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతే కాకుండా కురవి మండలం లోని భద్రకాళి సమేత విరభద్ర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వ దినం రోజున ప్రతి ఏటా భారీ సంఖ్యలో వస్తున్న దృష్ట్యా ఈ సారి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈఓ, సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నా రు. భక్తుల దర్శనానికి బారికేట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే చిన్న గూడూరు మండలం లోని చారిత్రాత్మక పుణ్యక్షేత్రం శివ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పా ట్లు జరుగుతున్నాయి.

**తెల్లవారుజాము నుంచే పూజలు**

చిన్న గూడూరు లో మహా శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం తెల్లవారుజాము 4 గంటల నుంచే ప్రారంభమవుతాయి. మేలుకొలుపు, గణపతిపూజ, రుద్రాభిషేకం, సాయంత్రం 7,00 గంటలకు శివపార్వతుల కళ్యాణం, అర్ధరాత్రి 12.00 గంటలకు లింగోద్భావ కార్యక్రమం తదితర పూజలు జరుగుతాయని భక్తులు మంచాల గౌరీ శంకర్, ప్రతాపని వెంకన్న,శ్రీరామ్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని చెవిటి వెంకన్న యాదవ్‌కు కేటాయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం



తుంగతుర్తి నియోజకవర్గం గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ఆరంగేట్రం చేసిన ప్రస్తుత సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ కు భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మాదగాని విక్రం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్ నాయకులతో సత్సంబంధాలు కలిగిన చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీలో అటు పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు నిర్వహించారని ముఖ్యంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా రెండు దఫాలు ఎంపికై ఏలాంటి మచ్చ లేకుండా చైర్మన్ గా కొనసాగారు. అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి చేపట్టిన నాటి నుండి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ సభ్యత్వాలు చేర్పించడంలో కూడా సూర్యాపేట జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచేలా వారు కృషి చేశారని ఒక పక్క మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ మరోపక్క తన రాజకీయ పలుకుబడిని నియోజకవర్గంలో ముఖ్యంగా బీసీ సామాజిక వర్గంలో అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీలో పేరు సంపాదించారు. నల్గొండ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు స్థానాల్లో భువనగిరి పార్లమెంటు స్థానాన్ని బీసీల కేటాయించినట్లయితే దాదాపు చెవిటి వెంకన్న యాదవ్ పేరు ఖరారు చేయనున్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు నాడు అధికారంలో ఉన్న పార్టీ నుండి ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన చెవిటి వెంకన్న యాదవ్ కి పార్లమెంటు టికెట్ ఇవ్వాలని పలువురు సీనియర్ నాయకులతో పాటు యువకులు సైతం కోరుతున్నారు. అధిష్టానం భువనగిరి స్థానాన్ని బీసీ బిడ్డ చెవిటి వెంకన్న యాదవ్ కు ఖరారు చేయాలన్నారు.

# స్వయంభు శ్రీ శంభులింగేశ్వర స్వామికి సహకారం అందించిన దాతలు





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



గ్రేటర్ వరంగల్ ఖిలా వరంగల్ మండలం మధ్య కోటలోని స్వయంభు శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి గర్భగుడిలో గ్రానైట్ ను పడమర కోటకు చెందిన రావుల రాజేష్ ముదిరాజ్ అందించారు. అలాగే స్వామి వారి కళ్యాణ మండప నిర్మానంను కుక్కల రాజు యాదవ్ (హిమ శ్రీ జ్యువెలర్స్) వారు నిర్మించారు.

# కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతం..

(మొదటి పేజీ తరువాయి)..

దేశంలో ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని గుర్తు చేశారు. లోక్‌సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లుకు ఆమోదం తెలిపింది జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమా రి అని, రాష్ట్రమంతా ఆమెను ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందన్నారు. దళితులు, గిరిజనులు, బీసీ, మైనార్టీలందరికీ ఒకే చోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామని చెప్పారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని, ప్రతి నియోజకవర్గంలో ఒకే క్యాంపస్‌లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలను చెరిపేయాలనుకుంటున్నామని తెలిపారు. ఫైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో శంకుస్థాపన చేశామని తెలి పారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు పెట్టుబడి అని, చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని చెప్పారు.

# ప్రజా వ్యతిరేక పాలన

(మొదటి పేజీ తరువాయి)..

నిర్వహిస్తామని అన్నారు. పోలీసులు అనుమతించకపోయినా ధర్నా చేసే ప్రయత్నం చేస్తామని ప్రకటించారు. ధైర్యం ఉంటే అనుమతి ఇవ్వాలని సూచించారు. కరువు వచ్చిందని, ఎవరూ తాగునీళ్లు, సాగునీళ్లు అడగవద్దని ముఖ్యమంత్రి అన్నట్లు అన్ని పత్రికల్లో వార్త వచ్చిందని ప్రస్తావించిన ఎమ్మెల్సీ కవిత. ఇది కరువు కాదు... కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్ ను బద్నాం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సృష్టించిన కృత్రిమ కరువు అని వ్యాఖ్యానించారు. అవగాహనరాహిత్యంతో ప్రభుత్వం చెరువులను నింపలేకపోయిందని, దాంతో ఆ నెపాన్ని ప్రకృతి వైపరిత్యంగా చిత్రీకరిస్తున్నామని మండిపడ్డారు. తెలంగాణ రైతులు ఇబ్బంది పడవద్దన్న భావనతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని గుర్తు చేశారు. ప్రాజెక్టులో ఎమైనా చిన్న చిన్న సమస్యలుంటే మరమ్మత్తు చేయాలని, కానీ పొలాలు ఎండబెట్టి రైతులకు అన్యాయం చేయడం దారుణమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి అనుభవం లేమి కారణంగా రైతులు, ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. కేవలం రాజకీయ అంశాలను తప్పా ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడడం లేదని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల కోణంలోనే సీఎం మాట్లాడుతున్నారని, బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా కూడా సీఎం స్పందించలేదని అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం లేదని అందరూ చెబుతున్నా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నట్లు దారుణాతి దారుణమైన పదజాలంతో కేసీఆర్ ను అనేక సార్లు దూషించడం సరికాదని సూచించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రతిపక్షాలను పదే పదే బెదిరించడం అప్రజాస్వామికమని స్పష్టం చేశారు. నిజానికి రాష్ట్రంలో పోలీసులు స్వేచ్ఛతో పనిచేస్తే ముఖ్యమంత్రిపై వందల కేసులు పెట్టాల్సి ఉండేదన్నారు. అంతు చూస్తామని... మానవ బాంబులవుతారని ముఖ్యమంత్రి మాట్లాడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.



**అరవింద్ ఎక్కడి నుంచి పోటీ చేసిన ఓడిస్తా...**

బీజేపీ ఎంపీ అర్వింద్ ఎక్కడ నుంచి పోటీ చేసినా ఓడిస్తానని శపథం చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్లలో అర్వింద్ ను ఓడించానని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లోనూ ఓడిస్తానని, అదే తన ఎజెండా అని స్పష్టం చేశారు. అయితే, తాను పోటీ చేసే విషయంలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. అలాగే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను బొందపెట్టాలని చూస్తున్నారని, అది ఆ పార్టీలతో సాధ్యం కాదని తేల్చిచెప్పారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066